
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ

Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 256 Issue No : 256 | ది. 19-12-2025 Date : 19-12-2025 | శుక్రవారం Friday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/- |
|---|---|---|---|---|---|---|


# కాంగ్రెస్‌కు అద్భుత ఫలితాలు..

## కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు పైగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తయినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మద్దతు ఇచ్చారన్నారు. ఈ విజయం పార్టీ కార్యకర్తల కష్టఫలితమన్నారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రదర్శన కనబర్చినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతం కావడం రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదపడుతుందని రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో సహకరించిన అధికారులు, ఓటర్లకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**గాంధీజీ పేరు తొలగించడం దారుణం: సీఎం రేవంత్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యగా ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. "గాంధీ అనే పేరు ఎక్కడా కనిపించకూడదని కేంద్ర బీజేపీ దురాలోచన చేస్తోందన్నారు. ఇది దేశ స్వాతంత్ర్య సమర ఆదర్శాలకు వ్యతిరేకమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని వివరాలు వెల్లడించారు. ఉపాధి హామీ పథకం గాంధీజీ స్ఫూర్తితో రూపుదిద్దుకున్నదన్నారు. దీని పేరు మార్చడం ద్వారా బీజేపీ తన రాజకీయ దురుద్దేశాలను ప్రదర్శిస్తోందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఈ పథకాన్ని ప్రస్తావించారనే కక్షతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ నిర్ణయం గ్రామీణ ప్రజలకు అన్యాయమని, పథకం పేరు మార్పు వల్ల దాని మూల ఆదర్శాలు మరుగున పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తుందని, దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్

- అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు
- ధైర్యంతో సంస్కరణలు చేయడం చంద్రబాబుకే సాధ్యమన్న మంత్రి పయ్యావుల
- ముఖ్యమంత్రికి అవార్డు రావడం రాష్ట్రానికే గర్వకారణమన్న అచ్చెన్నాయుడు
- టీమ్ వర్క్‌తోనే బిజినెస్ రిఫార్మర్ అవార్డు దక్కిందని సీఎం వ్యాఖ్య



**అమరావతి,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం పట్ల పలువురు మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు... 4వ సారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక... రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గడచిన 18 నెలల కాలంలో వివిధ సంస్కరణలు అమలు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేలా ఇప్పటే 25 పాలసీలు తెచ్చారు. దీంతో పాటు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా తెరవాలని నిర్ణయించారు. ఇలాంటి అనేక పాలసీలను రూపొందించిన సీఎం చంద్రబాబుకు గుర్తింపుగా ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించింది. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్'గా సీఎం చంద్రబాబును దేశంలోని వివిధ ప్రముఖులతో కూడిన జ్యూరీ ఎంపిక చేసింది. గురువారం సచివాలయంలో జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అవార్డు వచ్చిన అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రిని అభినందించారు.

**ఏపీ అభివృద్ధి మంత్రం నాయుడుగిరి: మంత్రులు..** సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ అవార్డు రావడంపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... "ఎకనామిక్ టైమ్స్ సంస్థ సీఎం చంద్రబాబుకు ఈ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలియజేస్తున్నా" అని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ..."సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ప్రకటించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎకనామిక్ టైమ్స్ తమ పత్రికలో పేర్కొన్న హెడ్డింగ్ చదివితేనే గూస్‌బంప్స్ వస్తున్నాయి. ఒకప్పుడు ఈ రాష్ట్రం దాదాగిరిని చూసింది... అభివృద్ధికి దూరమైంది. ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది... అభివృద్ధి వైపు వేగంగా పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే అసాధారణ ధైర్యం అవసరం. అలాంటి ధైర్యం టన్నుల కొద్ది సీఎం చంద్రబాబుకు ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు 25 కొత్త పాలసీలను ప్రవేశపెట్టింది... ప్రతి రోజూ కొత్తగా ఆలోచించాలని సీఎం ప్రేరణ ఇస్తుంటారు. ముఖ్యమంత్రి ఒక జనరేషన్ ముందే ఆలోచిస్తారు. దేశంలో ఆర్థిక సంస్కరణలను తొలిసారిగా స్వీకరించిన రాష్ట్రంగా అప్పట్లో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుదే. పవర్ సెక్టార్ రిఫార్మ్స్‌కు శ్రీకారం చుట్టింది కూడా ఆయనే. ముఖ్యమంత్రి ఎప్పుడూ గుర్తింపు కోసం కాకుండా... ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. చంద్రబాబు నాయకత్వంతో కలిసి పని చేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉంది."అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

**సహచరులు, అధికారుల క్రెడిట్‌తోనే అవార్డు: సీఎం చంద్రబాబు..** తనకు అవార్డు దక్కడంపై మంత్రులు, అధికారులు, జిల్లా కలెక్టర్లు అభినందనలు తెలపడంపై సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను స్వీకరించలేదని, విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. 'ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, జిల్లా కలెక్టర్లదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది.

# కోటి సంతకాల ప్రతులను గవర్నర్ కు అందజేశాం: జగన్

- పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు
- గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసిన వైఎస్ జగన్
- ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని తీవ్ర ఆరోపణ



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్ వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో జగన్ సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

# జనసేన పంచ వ్యూహం...గురి తప్పదంతే !



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కురుక్షేత్ర యుద్ధంలో పద్మవ్యూహం ఎంతలా పాపులర్ అయిందో అందరికీ తెలుసు. అలాగే రాజకీయ కురుక్షేత్రంలో ఎన్నో వ్యూహాలు ఎత్తులు వేయాల్సి ఉంటుంది. జనసేన ఏపీ రాజకీయాలో ప్రధాన రాజకీయ పక్షంగా ఉంది. వీలు చూసుకుని తమ స్థాయిని పెంచుకుని మరింతగా పటిష్టం కావాలని చూస్తోంది. దాంతో ఆ పార్టీ ఇపుడు పూర్తిగా సంస్థాగతమైన వ్యవహారాల మీద ఫుల్ ఫోకస్ పెట్టేసింది అని వార్తలు వస్తున్నాయి. ఒకనాడు జనసేన మీద ఏదైతే ఆరోపణలు విమర్శలు ఉన్నాయో వాటి అన్నింటికీ చెక్ పెడుతూ జనసేన తనదైన వ్యూహంతో గురి తప్పకుండా దూసుకుని పోవాలని చూస్తోంది అంటున్నారు

**పిఠాపురంలో ప్లాన్..** పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా ఉంటూ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఎక్కువ సమయం అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉంటారు. కాబట్టి తనకు బదులుగా ప్రభుత్వ పార్టీ వ్యవహారాలను చూసేందుకు ఇంచార్జి నేతలను నియమించుకున్నారు. అయితే ఒకరికే అవకాశం ఇస్తే మిగిలిన వారిలో అసంతృప్తి చెలరేగి అది వేరే విధంగా సంకేతాలు ఇస్తోంది. దాంతో సమిష్టి బాధ్యతగా ఫైవ్ మెన్ కమిటీని అక్కడ ఆయన నియమించి పార్టీని సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నారు. ఈ కమిటీలో సీనియర్లు పనిచేసిన వారు అంతా ఉన్నారు. దాంతో వీరంతా కో ఆర్డినేషన్ తో పనిచేస్తున్నారు.

**ఈసారి రెట్టింపు..** ఇక జనసేన అనేక రకాలైన కారణాల వల్ల 2024 ఎన్నికల్లో 21 సీట్లకే పరిమితం అయింది. అయితే సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో సీట్లు గెలుచుకుని కూటమిలో టీడీపీ తరువాత రెండవ బలమైన మిత్రపక్షంగా ఉంది. ఇక 2029 నాటికి ఈ సీట్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలని చూస్తోంది. అంటే 42 అన్న మాట. మరి సీట్లు కొత్తవి డిమాండ్ చేయాలి అంటే సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సి ఉంది. అందుకే జనసేన తన పార్టీని మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో పటిష్టం చేసే పనిలో ఉంది అని అంటున్నారు.

**క్షేత్ర స్థాయిలో "..** జనసేన తన పార్టీని బలోపేతం చేసుకోవడం లేదని విమర్శలు ఇంతకాలం వినిపించాయి. ఇపుడు అలాంటి చాన్స్ లేకుండా జనసేన ముందుకు సాగాలని చూస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న కమిటీలను మొత్తంగా రద్దు చేసింది. వాటి స్థానంలో తొందరలో కొత్తగా గ్రామ వార్డు నుంచి గ్రామం మండలం, నియోజకవర్గం జిల్లా ఇలా అన్ని చోట్లా పటిష్టం చేసుకునేందుకు ఫైవ్ మెన్ కమిటీలను ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. ఈ ఫైవ్ మెన్ కమిటీలలో పార్టీలో మొదటి నుంచి పనిచేస్తున్న వారితో పాటు సీనియర్లు, సామాజిక వర్గం, రాజకీయ కోణంలో చూసుకుంటూ సమర్థులు అయిన వారికి చోటు ఇవ్వాలని చూస్తున్నారు.

**సమిష్టి నిర్ణయాలు..** ఈ విధంగా ప్రతీ చోటా ఇంచార్జిని పెట్టి ఫైవ్ మెన్ కమిటీతో సమిష్టి నిర్ణయాలు తీసుకునేలా చేయడం ద్వారా పార్టీ నిర్మాణాన్ని కొత్త పుంతలు తొక్కించాలని జనసేన ఆలోచిస్తోంది. దీని వల్ల అందరికీ అవకాశాలు వస్తాయని అదే సమయంలో పార్టీ ఎటూ అధికారంలో ఉంది కాబట్టి మరింతగా పుంజుకుని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి ఎదిగేందుకు వీలు ఉంటుందని భావిస్తున్నారు. స్థానిక ఎన్నికలకు కూడా ఈ ప్రయోగం బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. "సో"జనసేన రెడీ అన్న మాట.

# తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు వెల్లడి

- తెలంగాణలో గ్రూప్ 3 ప్రొవిజనల్ ఎంపిక జాబితా విడుదల
- 1,388 పోస్టులకు గాను 1370 మంది అభ్యర్థుల ఎంపిక
- అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫలితాలు
- కోర్టు తీర్పునకు లోబడి జాబితా ఉంటుందన్న టీజీపీఎస్సీ

**తెలంగాణ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుభవార్త చెప్పింది. గ్రూప్-3 సర్వీసులకు సంబంధించి ప్రొవిజనల్ ఎంపిక జాబితాను గురువారం విడుదల చేసింది. మొత్తం 1,388 పోస్టులకు గాను 1,370 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. 2022లో 1388 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ గ్రూప్-3 నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పోస్టులకు రాతపరీక్షలు నిర్వహించారు. అయితే గ్రూప్-1, 2 వివాదాలు, పలు కోర్టు కేసుల కారణంగా ఫలితాల వెల్లడిలో జాప్యం జరిగింది. తాజాగా, ఈ ఏడాది మార్చి 14న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (GRL) ఆధారంగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు కమిషన్ తెలిపింది. ఎంపికైన వారి హాల్ టికెట్ నంబర్లను అధికారిక వెబ్‌సైట్ https://www.tgpsc.gov.inలో అందుబాటులో ఉంచామని, అభ్యర్థులు తమ వివరాలను చూసుకోవచ్చని టీజీపీఎస్సీ సూచించింది. అయితే, ప్రస్తుతం విడుదల చేసిన ఈ జాబితా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్ల తుది తీర్పునకు లోబడి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. అభ్యర్థులు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే, వారి ఎంపికను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం కమిషన్‌కు ఉంటుందని టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ ప్రియాంక ఆలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


దస్తావేజు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ, మొగల్రాజపురం, సిద్ధార్థనగర్, హెచ్‌ఆర్‌టీ రెసిడెన్సీ, ఫ్లాటు నెం.106 కాపురస్తుడు డిఎస్‌ఎస్‌పి ప్రసాద్ పి అను నేను ది.07-09-1954లో విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రీ కాబడిన నా ఇంటియొక్క ఒరిజినల్ దస్తావేజు 2143/1954 తీసుకొని, నా ఇంటి నుండి గాంధీనగర్‌కు జిరాక్సు తీయించుకొనుటకు వెళ్లు సందర్భంలో మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజు జారి పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.


సెల్ నెం.9985882852


# ఢిల్లీ వెళుతున్న సీఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరోజు సాయంత్రం 6 గంటలకు అమరావతి నుంచి ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు. రేపు శుక్రవారం వరుసగా ఆరుగురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్, పెట్రోలియం-సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర నౌకాయాన, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో భేటీ అవుతారు. ఈ సమావేశాల్లో కేంద్ర భాగస్వామ్యంతో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతి, వాటికి అవసరమైన నిధులు, అనుమతులపై చర్చిస్తారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని శుక్రవారం రాత్రికే ఆయన తిరిగి అమరావతి చేరుకుంటారు. అనంతరం శనివారం అనకాపల్లి జిల్లాలో జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు.

# గాంధీజీ పేరు తీసేస్తే చరిత్ర మారుతుందా?

- ఉపాధి హామీ పథకం పేరు మార్పు గాంధీజీని అవమానించినట్లే
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం



**హైదరాబాద్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును తొలగించడం ఆయనను అవమానించినట్లేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసం బంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన పేరును తొలగించడం సిగ్గుచేటని అన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో 2005లో ఆనాటి యూపీఎ ప్రభుత్వం చారిత్రాత్మకమైన ఉపాధి హామీ పథకాన్నితీసుకువస్తే గడచిన పది సంవత్సరాల నుంచి బిజేపీ ప్రభుత్వం ఆ పథకానికి తూట్లుపొడుస్తూ నీరుగారుస్తోందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, రాష్ట్రాలపై 40 శాతం భారాన్ని నెట్టడం పేదల పొట్ట కొట్టడమేనని దుయ్యబట్టారు. ఈ రోజు పార్లమెంట్‌లో తీసుకువచ్చిన బిల్లు అభివృద్ధి తిరోగమనమేనని, రాష్ట్రాలపై మోయలేని భారమని అన్నారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' ఇప్పుడు 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్' గా మార్చడం అన్యాయమని అన్నారు. లోక్‌సభలో బలవంతంగా గురువారం ఆమోదించిన ఈ కొత్త బిల్లు, పథకం యొక్క స్వభావాన్ని, నిధుల సమీకరణను పూర్తిగా మార్చివేసిందని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద 20 ఏళ్ల క్రితం యూపీఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పేరు మార్చడం వెనుక కేంద్ర పాలకుల సంకుచిత మనస్తత్వం కనిపిస్తోందని, పేరు మార్చినంత మాత్రాన వారి వైఫల్యాల నుంచి కప్పిపుచ్చుకోలేరని అన్నారు. వికసిత్ భారత్ అని నినాదాలు ఇస్తూ, గ్రామీణ భారతానికి వెన్నెముకగా ఉన్న పథకాన్ని అగాధంలోకి నెడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, పేదల కడుపు కొడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# కొన్ని జిల్లాల్లో నేరాలు పెరగడంపై చంద్రబాబు అసంతృప్తి

**అమరావతి,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పోలీసింగ్ అంటే నేరస్థుల్లో భయం కలగాలని, శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్ష వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని జిల్లాల్లో నేరాల సంఖ్య పెరుగుతున్న తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లతో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ మొత్తం మీద తగ్గినా, కొన్ని జిల్లాల్లో మాత్రం ఆందోళనకరంగా పెరగడానికి గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. "అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో నేరాలు ఎందుకు పెరిగాయో లోతుగా అధ్యయనం చేయాలి. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఆస్తి సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు కావడానికి కారణాలేమిటి? శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లాల మధ్య నేరాల రేటులో ఇంత వ్యత్యాసం ఉండటంపై దృష్టి సారించాలని సూచించారు. అంతకుముందు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# విద్యార్థులు లక్ష్యసాధనలో అలుపెరుగని ప్రయాణం చేయాలి- ప్రముఖ సినీనటుడు సుమన్



**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రముఖ సినీ నటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సుమన్ తల్వార్ విద్యార్థులతో ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. తెలుగు సినీ వినీలాకాశంలో హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొంది, అన్ని తరాల ప్రేక్షకుల మన్ననలుపొంది, వెంకటేశ్వర స్వామి అంటే ఇలాగే ఉంటారనిపించే అందాల నటుడు, ఆదిత్య విద్యాసంస్థలకి అత్యంత ఆత్మీయులైన హీరో సుమన్ తల్వార్ ఆదిత్య డిగ్రీ కళాశాలకు విచ్చేసి విద్యార్థులు, అధ్యాపకులతో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలలో పాఠ్యాంశాలతో పాటు,సేవా కార్యక్రమాలకు,భాష, సాహిత్య, కళా రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. కళలు మానసిక ఆనందానికి దోహదపడతాయని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థలలో సేవలందించిన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు ప్రస్తుత సినీ రంగంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ హీరో సుమన్ మాట్లాడుతూ ఈ స్థాయికి తనను నడిపించిన తల్లిదండ్రులకు గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన జీవితంలో సాధించిన విజయాలను అపజయాలను తెలిపారు. తన విజయం వెనుక తన తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులకు వివరించారు. సినిమా ప్రపంచానికి పరిచయమైన నాటినుండి నేటి వరకు జరిగిన సంఘటనలను ఎదు ర్కొన్న తీరు వివరించారు. అన్నమయ్య సినిమాలో శ్రీ వెంకటేశ్వరునిగా చేసిన పాత్ర ద్వారా తనకు వచ్చిన గౌరవాన్ని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యసాధనలో అలుపెరుగని ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని అన్నారు. ఇంత చక్కటి వాతావరణంలో కళాశాలను నిర్వహిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ ను ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖధిపతి టి. తేజేశ్వరరావు, అధ్యాపకులు డి. అశ్విని, కె.సుభాషిని, అధ్యాపకులు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం సుడిగాలి పర్యటన చేసారు. గూడూరు పంచాయతీ పరిధిలో ఇల్లు కాలిపోయిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న రోగులను వైద్యులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా వైద్య బృందానికి పలు సూచనలు కూడా చేయడం జరిగింది తన కృషితో వచ్చిన ట్రాన్సఫర్ సోలార్ సిస్టం ఏర్పాటును పరిశీలించిన ఎమ్మెల్యే ఇటీవల గూడూరులో చనిపోయిన వారింటికి వెళ్లి పరామర్శించారు. కలపటం తరకటూరు గ్రామాల్లో అస్వస్థకు గురైన తెలుగుదేశం పార్టీ నాయకులను పరామర్శించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు డీసీ చైర్మన్ పోతన స్వామి మాజీ సర్పంచ్ రామోజీ కోలపల్లి రజిని ఎస్ ఎస్ కే ఆంజనేయులు బేతాళ స్వామి రాసి శెట్టి దుర్గారావు కాట్రగడ్డ సత్యనారాయణ సోమయ్య మత్తి సుబ్రహ్మణ్యం కాట్రగడ్డ కృష్ణ సలీం కట్ట రెడ్డి నాగ మురళి కేశవ అంబటి అయ్యప్ప మహమ్మద్ యాసిన్ అబ్దుల్లా బేగ్ బచ్చుల రామాంజనేయులు ఎర్రబోతు శివయ్య కిరణ్ దితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లో అల్పాహారం స్వీకరించిన ఇంచార్జి కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారిందని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. రూ.5లకే నాణ్యమైన, హైజానిక్ ,రుచికరమైన ఆహారం అందించడం అన్న క్యాంటీన్ ప్రత్యేకత అని ఆయన అన్నారు. కాకినాడ నగరంలోని రాజా ట్యాంకు ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కేటీ సుధాకర్‌తో పాటు ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్‌కు వచ్చిన పేద ప్రజలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై ప్రజల అభిప్రాయాలను కమిషనర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సూచనలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం పూర్తిగా హైజానిక్ గా,రుచికరంగా ఉండటంతో పాటు పేద ప్రజలకు తృప్తికరంగా ఉందన్నారు. క్యాంటీన్‌ను వినియోగిస్తున్న పేద ప్రజలు కూడా తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, అతి తక్కువ ధరకు కడుపునిండా భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్‌తో పాటు నగరపాలక సంస్థకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ విత్తనం విస్సన్నపేటదే ?

## -కానీ ఫలాలు పంచింది బయట ప్రాంతాలకే !



**విస్సన్నపేట,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సంస్థను 2023 సంవత్సరంలో ప్రారంభించి సేవే లక్ష్యంగా మొక్కలు నాటుట తదితర కార్యక్రమాలతో తొలి రోజులలో శ్రీకారం చుట్టడం జరిగింది. లక్షకు 9 శాతం వడ్డీ ఇస్తామని జిల్లా హెడ్ గా నియామకం పొందిన వారికి ప్రతినెల ఆఖరి తేదీన 5% బోనస్ వారు అందించే డిపాజిట్లు పై ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు ఒకటో తారీకు వస్తాయి కానీ మనం ముందు రోజే అందిస్తామని హామీలు ఇవ్వడంతో పాటు ఆచరణలో పెట్టడంతో నివాసం ఉంటున్న ఇల్లు భార్య మెడలో ఉన్న బంగార%శీ%, పిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకునే సొమ్ము ఇలా ఒకటి ఏమిటి ప్రతి రూపాయి ఎవరి వద్ద ఎప్పుడు ఎక్కడ కనపడిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సంస్థకు చేరే విధంగా సంస్థతో సంబంధాలు ఉన్న ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయడం జరిగింది. సోషల్ మీడియా మధ్యమాలో సమాచారం అందుకున్న వారు జిల్లాల వారీగా ఒక్కొక్కరు బయటకు రావడం జరుగుతుంది. డిపాజిట్లు చేసిన కోట్లాది రూపాయల సొమ్ముకు మార్చి నెల వరకు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎలాంటి విఘ్నం లేకుండా అప్రతిహసంగా వడ్డీ సొమ్ము జెట్ స్పీడ్ తో చెల్లించడం జరిగింది. మార్చి నెల వరకు సజావుగా జరిగిన ఆర్థిక లావాదేవీలు ఆగిపోవడంతో ఏజెంట్లు ప్రశ్నించడంతో డిపాజిట్లు పక్కన 30 రోజులలో లైన్ క్లియర్ అవుతుందని నమ్మ పలకడం జరిగిందని బాధిత వర్గం తెలుపుతోంది. నమ్మకంగా ఇంటికి వెళ్లిన కొన్ని రోజులలోనే ఆత్మహత్య చేసుకోవడంతో డిపాజిట్లు చేసిన వారు చేయించిన వారి జీవితాలలో కారు మబ్బులు కమ్ముకున్నాయి. నంద్యాల, వరంగల్, మచిలీపట్నం, గన్నవరం తదితర ముఖ్య ప్రాంతాలలో అత్యధికంగా డిపాజిట్లు అయ్యాయని తెలుస్తోంది. ఏది ఏమైనా విత్తనం నాటిన తొలి ప్రాంతం విస్సన్నపేట పరిసర ప్రాంత గ్రామాలలో జరిగిన వ్యాపారం స్వల్పమని డిపాజిటర్లు 99.999 శాతం పక్క రాష్ట్రం తెలంగాణలోని జిల్లాలతో పాటు ఆంధ్రాలో కొన్ని నియోజకవర్గాల వారే అని సర్వత్రా వినిపిస్తుంది.

# మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ను కలిసిన బొట్లా రామారావు



**ఒంగోలు,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కొండపి నియోజకవర్గం నకు చెందిన బొట్లా రామారావు ను వైఎస్సార్సీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వైఎస్సార్సీపీ మీడియా ప్రతినిధి గా నియామకం చేయడంతో బొట్లా రామారావు వైఎస్సార్సీపీ పి ఏ సీ సభ్యులు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించడమైనది.

# శాస్త్రోత్వంగా కుక్కుట శాస్త్ర ప్రకారం కోడిపందాలు



**విస్సన్నపేట,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** భారతదేశంలో కర్ణాటక, ఒరిస్సా, కేరళ,తమిళనాడు ప్రాంతాలలో కోడిపందాలు నిర్వహించిన ఆంధ్ర దేశంలో బొబ్బిలి యుద్ధం సమయం నుండి పలనాటి బ్రహ్మానాయుడు వంశీకులు కోడిపందాలు వారి ప్రతాపాలకు పౌరుషానికి గుర్తుగా వేసే వారని చరిత్ర తెలియజేస్తుంది. ఉత్తమ విద్యను నేర్చుకునేందుకు చిన్నారులకు గురుకుల పాఠశాలలు నాడు ఉన్నట్లు అవే నేడు రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్పు చెందిన విధంగా కోడిపుంజులకు కూడా శిక్షణా పాఠశాలలు వైద్యం, స్విమ్మింగ్, జీడిపప్పు పిస్తా బాదం పప్పు వంటి పౌష్టికాహారం తో పాటు దినసరి వ్యాయామం చేయించేందుకు శిక్షకులు కూడా సంవత్సరం అంతా కోళ్ల గూడుల వద్ద నివాసం ఉంటారని తెలుస్తోంది. లక్ష రూపాయలు నుండి 5 లక్షల రూపాయల వరకు విలువ చేసే కోడిపుంజులు కూడా కొందరి యజమానుల వద్ద ఉంటాయని లక్షల రూపాయల పందేలు చేస్తాయని కొందరు అనుకుంటున్నారు. సంక్రాంతి వచ్చిందంటే ఆ ప్రాంత ప్రభుత్వాలు అనుమతులు ఉన్న ప్రాంతాలలో కోడిపందాల నిర్వహణ జరుగుతోందని అయితే కొన్ని చోట్ల కోడి పుంజు కాలికి కత్తి కట్టి ఇరువైపులా పందాలు నిర్వహిస్తారని మరికొందరు బరి%వ%లోకి పుంజులు దింపే వరకు ముసుగు తీయకుండా ఉంటారని వాటిని ముసుగు పందాలు అంటారని భోగి సంక్రాంతి కనుమ పర్వదినాలలో అత్యధికంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించే హిందువులతో పాటు పండుగకు వచ్చిన కొత్త అల్లుళ్ల అడుగులతో ప్రతి గృహం రంగురంగుల ముగ్గులతో గొబ్బెమ్మలతో రకరకాల పువ్వులు పండ్లతో శోభయమానంగా ఉంటుందని సర్వత్రా వినిపిస్తుంది. భోగి మంటల వేడి నీటి స్నానమాసరించి గ్రూపుగా గృహాల మధ్య అరిసెలు చక్రాలు సమిష్టిగా వంటలు చేసుకుని పంచుకోవడం జరుగుతుంది. పందెం కోళ్ల రకాలు కాకి,సేతు, పర్ల, డేగ,నెమలి, కౌజు వంటి వివరాలతో కుక్కుట శాస్త్రం అంటే పంచాంగం ద్వారా వాటి జన్మ నక్షత్రాలు జాతకాలు పరిశీలించే అనుభవజ్ఞులు ఉంటారని ఎత్తుడు, దించుడు, చూపుడు, ముసుగు, డింకీ పందాలు వంటివి సర్వ సాధారణంగా జరుగుతూ ఉంటాయని ఆంధ్ర రాష్ట్రంలో సంక్రాంతి సంస్కృతిలో కోడిపందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని కృష్ణ గోదావరి జిల్లాలో వీటి ప్రాధాన్యత మరింత ఎక్కువగా ఉంటుందని సర్వత్రా తెలిసిందే. గత సంవత్సరం కొన్ని ప్రాంతాలలో డిజిటల్ తెరలు ఏర్పాటు చేసి హై వోల్టేజ్ లైట్లు వెలుతురులో కోడిపందాల కొరకు 6,000 మంది వీక్షకులు కోడిపందాలను ఆ బరిలో ఎటువైపు నుండి చూసిన ప్రస్ఫుటంగా కనపడే విధంగా వేదికలు తయారు చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు మాంసాహార శాఖాహార ఆహార పదార్థాలను, స్నాక్స్, కూల్ డ్రింక్స్ కూర్చున్న సీట్ వద్దకే అందించటం వినూత్న ప్రయోగాలు చేసినట్లుగా సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి.

# 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామపంచాయతీ రిజర్వేషన్




**విస్సన్నపేట,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మండలం ప్రాతిపదికగా 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్పంచి అభ్యర్థులకు వార్డు మెంబర్లకు రిజర్వేషన్లు ఖరారు కానున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. మండలం యూనిట్గా తీసుకొని గ్రామంలో అత్యధిక సామాజిక వర్గ జనాభ కలిగిన వారికి మొదటి రిజర్వేషన్ అంటే ఒక గ్రామంలో ఓసీలు ఎక్కువగా ఉంటే ఓసి సర్పంచి రిజర్వేషన్ తో ప్రారంభమవుతుందని తరువాత జరిగే ఎన్నికలలో సెకండ్ ప్లేస్ సామాజిక వర్గ అభ్యర్థి లైనులో ఉంటారని తెలుస్తోంది. ఇదే నిజమైతే విస్సన్నపేట మండల కేంద్రంలో ముదిరాజ్ పద్మశాలి రజక గౌడ కుమ్మరి వడ్డెర నాయి బ్రాహ్మణ తదితర బిసి సామాజిక వర్గాలు అత్యధికంగా ఉన్నట్టుగా తెలుస్తోంది.

# రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

## -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** పప్పుదినుసుల కొనుగోలుకు కూటమి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను ఖరీఫ్ 2025%-%26లో ఎర్రగొర్రె, పెసర, మినుముల కొనుగోలు నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా ప్రైస్ సపోర్ట్ స్కీమ్ అమలు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.గురువారం ఎమ్మెల్యే కార్యాలయం నుండి వెలువడిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.ఖరీఫ్ 2025%-%26 సీజన్‌లో ఎర్రగొర్రె (రెడ్‌గ్రామ్), పెసర (గ్రీన్‌గ్రామ్), మినుములు (బ్లాక్‌గ్రామ్) వంటి పప్పుదినుసుల కొనుగోలును నాఫెడ్ ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ ఉద్యానవన మార్కెటింగ్ శాఖ జారీ చేసిన కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మార్గదర్శకాలు విడుదలయ్యాయని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా రైతులు తమ పంటలను కనీస మద్దతు ధర కు నేరుగా ప్రభుత్వ సంస్థలకు విక్రయించే అవకాశం కలుగుతుందని, మధ్యవర్తుల దోపిడీ లేకుండా నేరుగా కొనుగోళ్లు జరుగుతాయని పప్పుదినుసుల సాగుకు ప్రోత్సాహం లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పంటల తూకం, రవాణా, చెల్లింపులు వేగంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల శ్రేయస్సే రాష్ట్ర అభివృద్ధికి బాట వేస్తుందని ఆమె అన్నారు.

# ఈట్ స్ట్రీట్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు: ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని ఈట్ స్ట్రీట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం ఆయన ఈట్ స్ట్రీట్‌ను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈట్ స్ట్రీట్‌కు సంబంధించిన వ్యాపారస్తులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఇంచార్జి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.డ్రైనేజ్ ఏర్పాటు,త్రాగునీటి సౌకర్యం కల్పించడం, సరైన లైటింగ్ ఏర్పాటు చేయడం, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని,అలాగే ఆదివారం రోజున ఈట్ స్ట్రీట్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. వ్యాపారస్తుల సమస్యలపై ఇంచార్జి కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈట్ స్ట్రీట్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ,ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో పోస్టర్ ఆవిష్కరణ



**కృత్తివెన్ను,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కృతివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి పల్స్ పోలియో ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ఈ నెల డిసెంబర్ 25 న జరుగునున్నపల్స్ పోలియో పై మండల పరిషత్ లో గురువారం హెల్త్ అలాగే ఐసిడిఎస్ సిబ్బంది తో కలిపి నిర్వహించనట్లు వైద్యాధికారులు డాక్టర్ సాయి సందీప్. డా.మిధున తెలిపారు. పల్స్ పోలియో ప్రోగ్రామ్ లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్, పీ హెచ్ సి సూపర్వైజర్లు ఎన్ఎమ్ లు ఎ ల్ ఎమ్ పీ హెచ్ ఆశలు వర్కర లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నానీ ఈ ఆదివారం జరగబోయే బూత్ యాక్టివిటీస్ ,హౌస్ టు హౌస్ సర్వే , లాజిస్టిక్స్ డిస్ట్రిబ్యూషన్ జరిగిందని ,అన్నిటి గురించి ట్రైనింగ్ ఇవ్వటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ గ ఎంపిడిఓ శ్రీనివాసరావు మరియు సీతనపల్లి ప్రెసిడెంట్ సునీత పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించరు పల్స్ పోలియో ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలని ఎంపీపీ వైద్య శాఖ తెలిపారు

# సెమీ క్రిస్మస్ వేడుకలలో విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక పాత బస్టాండ్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ ప్రాంగణంలో నందిగామ పాస్టర్స్ ఫెయిత్ ఫైర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని, అన్ని మతాలూ మానవత్వం, ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించగా పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,పాస్టర్స్ ఫెయిత్ ఫైర్ ఫెలోషిప్ నాయకులు, క్రైస్తవ సంఘ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు,విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సెమీ క్రిస్మస్ వేడుకలు నందిగామలో మత సామరస్యాన్ని, సోదరత్వాన్ని మరింత బలోపేతం చేశాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.


# వృద్ధ, వితంతువులకు చీరల పంపిణీ





**గన్నవరం,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** గన్నవరం జిల్లాలోని దళితవాడ కి చెందిన వృద్ధ మహిళలు, వితంతువుల కోసం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. స్థానిక న్యాయవాది తిరివిధి వెంకయ్య ఆర్థిక సహాయంతో 100 మందికి చీరలు పంపిణీ చేసారు.గత 15 ఏళ్ళ నుంచి పేద మధ్య తరగతి కుటుంబాలకు వస్త్ర దానాలు చదువుకునే విద్యార్థులకు కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అనారోగ్య సమస్యలతో తలెత్తుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడం పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వెంకయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ, సామాజిక ప్రముఖులు కె.వి.ఆర్. కిషోర్, వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు, పోలిమేర పేతురు బొక్కినాల కోటేశ్వరావు, రాంబాబు బుల్లియ్య తదితరులు హాజరయ్యారు.

# రికార్డులు పరిశీలించిన ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విసన్నపేట,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామ పంచాయతీలో ఎంపీడీవో చిన్న రాట్నాలు గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో కే హరికృష్ణ కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు

**అమరావతి,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :**దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ... 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ ప్రకటించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు.

ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది.

# శాంతి ప్రేమ కరుణ రసాలే ఏసుక్రీస్తు బోధనలు.

● డి ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు.






**జవహర్ నగర్ డిసెంబర్ 18: (వార్తా ప్రభ)** శాంతి, ప్రేమ, కరుణ రసాలే ఏసుక్రీస్తు బోధనలని శాంతి కరుణతోటే ఏదైనా సాధించవచ్చునని ప్రపంచానికి శాంతి సూత్రమే ఉన్నత విలువలను బోధిస్తుందని డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. జీసస్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ బార్నాబాస్, పాస్టర్ జాన్ అధ్యక్షతన నాచారం ఫైర్ఫైటింగ్ కాలనీలో మినీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ, ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి మానవాళికి ఎంతో ఉపయోగకరమని శాంతి సామరస్యం ఉన్నచోటే ఉన్నత విలువలు తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని మంచి సమాజం ద్వారానే రాష్ట్రము దేశము ఉన్నత స్థానాల్లోకి వెళ్తాయన్నారు. జవహర్ నగర్ లో ప్రతి పౌరుడు ఏసుక్రీస్తు బోధనలు ఆచరించి, శాంతి స్థాపనకు తోడ్పడాలన్నారు. అనంతరము క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాగేష్ రజక, అందే నరేందర్, మామిడిపల్లి పరమేష్ చారి, వెంకన్న, పోతగాని వెంకటేష్, మౌలాలి ,కుమార్, కృష్ణ, యేసేపు, రాజు, ప్రేమ్, శ్రీను, డేవిడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు ఐడిపిఎల్

### భూ కబ్జా గుర్తుకు రాలేదా ఎమ్మెల్యే కృష్ణారావు..?

**మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**2021 లోనే కాంగ్రెస్ పార్టీ ఐడిపిఎల్ భూములపై ఫిర్యాదు చేసింది**



**కూకట్ పల్లి, డిసెంబర్18(వార్తాప్రభ)**అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐడిపిఎల్ భూ కబ్జా బాగోతాలపై విచారణ జరగకుండా చేసింది కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వే అని ఇప్పుడు అధికారం పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బండారం ఎక్కడ బయట పడుతుందోనని ముందుగానే గుమ్మడికాయల దొంగ ఎవరంటే సంకలు గుద్దుకున్నట్లు ఎమ్మెల్యే తానే ఐడిపిఎల్ భూములపై ముందుగా అధికారులకు లేఖ రాశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడిపిఎల్ భూ అక్రమాలపై మొదటగా ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని గతంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారులను కోరింది తానేనని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు జోరుగా సాగుతున్న సమయంలోనే తేదీ 13-09-2021న అప్పటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు, తేదీ 22-10-2021న మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే ఎమ్మెల్యే భూభాగోతం బయటపడటం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, ఎమ్మెల్సీ కవితకు మధ్య జరిగిన ఒప్పందాలు ఏమి జరిగాయో ఎమ్మెల్యేనే చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత ఐడిపిఎల్ భూకబ్జా విషయాన్ని అప్పుడు ఎందుకు ఎమ్మెల్యే బయటకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా బేరసారాలు బెడిసి కొట్టడంతోనే ఐడిపిఎల్ భూకబ్జా బండారం బయట పడిందని వారు పేర్కొన్నారు.

## దేవేందర్ రావు కు ఘన నివాళులు అర్పించిన బిజెపి నేత వడ్డేపల్లి




**కూకట్ పల్లి,డిసెంబర్ 18(వార్తాప్రభ):**కూకట్‌పల్లి నాయకులు, మాజీ కౌన్సిలర్ కీ.శే. కురుమయ్య గారి దేవేందర్ రావు వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి దేవస్థాన్ విల్లాస్‌లోని కె.డి.ఆర్ సర్కిల్ వద్ద ఉన్న దేవేందర్ రావు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ దేవేందర్ రావు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని,కూకట్‌పల్లి ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య గారి సుదర్శన్ రావు, శివయ్య గారీ బాలకృష్ణ,భాస్కర్ రావు,కొండల్ రావు,సురేష్ రావు, భూపతి రావు,ఆనంద్ రావు,శేఖర్, కిషోర్,నాగరాజు,నర్సింగ్ రావు, ప్రశాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# "అనురాగ్" పాఠశాల లో ఘనంగా సెమి క్రిస్మస్ దినోత్సవము









**కాప్రా, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యెల్లారెడ్డి గూడ లో కల "అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాల"లో సెమి క్రిస్మస్ వేడుకను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ వేడుకకు ముఖ్య అథితులుగా యం. వాసుదేవ్, రీజినల్ డైరెక్టర్, యన్,సి,టి,ఇ, (రిటైర్డ్), ఈ. వి. శ్రీనివాస్, ఐ,టి,సి. ఆగ్రోటెక్, జనరల్ మేనేజర్, శ్రీమతి సుహా థామస్, సీనియర్ మేనేజర్, సౌత్ ఇండియన్ బ్యాంకు మరియు హెచ్.బి.యల్ నుండి శ్రీమతి శ్రావణి మరియు శ్రీమతి త్రిశూల్య లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులకు ప్రత్యేక పిల్లలు పుష్పగుచ్చములను బహూకరించి స్వాగతించారు. "అనురాగ్"డా. రామ్, అతిథులు మరియు ప్రత్యేక పిల్లలతో కలిసి ఉదయం 11.45. గంటలకు జ్యోతి ప్రజ్వలన చేయగా, శ్రీమతి అంజలీనా రూత్ ప్రేయర్ చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భముగా వాసుదేవ్ మాట్లాడుతూ నేను అనురాగ్ కి ఎప్పుడు వచ్చిన ప్రశాంతత మరియు డివైన్ గా అనిపిస్తుందని మరియు నాకు అనురాగ్ లో గడపడం ఇష్టమని తెలిపారు. ఈ పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఎంతో ఓపికతో కేర్ తీసుకొని శిక్షణ ఇస్తున్నందుకు అభినందిస్తూ, అనురాగ్ పాఠశాల సంరక్షణలో వీరు ఉండడం పిల్లల అదృష్టమని,వీరి సేవలో అనురాగ్ దేవుని రూపంలో పేరెంట్స్ కు వున్నదని కొనియాడారు. ఈ సందర్భముగా శ్రీమతి సుహా థామస్ మాట్లాడుతూ ఈ క్రిస్మస్ అంటే ప్రేమ శాంతి కి చిహ్నం అని, ఈ వేడుకలలో పాలుపం చుకోవడం ఆనందం గా వున్నదని మరియు అనురాగ్ చేసే సేవలను కొనియాడారు. చివరిగా శ్రీమతి వీణ వాసుదేవ్ మాట్లాడుతూ మేము ఇక్కడ జరిగే ఓనం, విసు లాంటి ఎన్నో కార్యక్రమములకు వస్తామని, ఈ రోజు వాసుదేవ్ 75 వ జన్మదినం మరియు సెమి క్రిస్మస్ ను అనురాగ్ తో కలిసి జరుపు కోవడము ఆనందంగా వున్నదని తెలిపారు. ఈ సందర్భముగా సౌత్ ఇండియన్ బ్యాంకు వారు తెచ్చిన క్రిస్మస్ కేక్ ను విచ్చేసిన అతిథులు, పిల్లలతో కలిసి కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు ను తెలిపారు. ఈ సందర్భముగా డా. రామ్ వాసుదేవ్ నకు 75 వ జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ తన అమూల్యమైన రోజును మనతో కలిసి జరుపుకుంటున్నందుకు సంతోషముగా వున్నదని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా గత 10 రోజులుగా టీచర్ ల ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ప్రదర్శించిన స్కిట్, గ్రూప్ డాన్స్, క్రిస్మస్ వివిధస్పెషల్ ఫాన్సీ డ్రెస్ లు అందరిని ఆకట్టుకొన్నాయి. తదుపరి శ్రీమతి అంజలీనా రూత్ ఆధ్వర్యంలో కాండిల్ లైట్ క్రిస్మస్ కోరల్ సింగింగ్ ను ప్రదర్శించారు. ప్రత్యేక పిల్లలందరికీ కేక్, చాక్లేట్లు, జెమ్స్ మరియు మఫిన్స్ మొదలైన వాటితో కూడిన క్రిస్మస్ ప్రత్యేక గిఫ్ట్ ప్యాక్ లను అందచేశారు. డా. రామ్, చివరగా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతము చేసిన యం.వాసుదేవ్, శ్రీమతి సుహా థామస్, ఈ. వి. శ్రీనివాస్ మరియు శ్రీమతి శ్రావణి మరియు శ్రీమతి త్రిశూల్య లకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమములో వాలంటీర్లు, కేర్ టేకర్స్, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 150 ఉద్యోగాల ఖాళీలకు జాబ్ మేళా

**ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, డిసెంబర్ 18 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఎస్బీఐ లైఫ్ ,కొత్తగూడెం వారి సంస్థ నందు పనిచేయుటకు, మొత్తం (150) ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు,ఉపాధి కల్పనా శాఖా ఆధ్వర్యంలో ఈ నెల 20 డిసెంబర్ శనివారం నాడు జాబ్ మేళ, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాల్వంచ, నందు నిర్వహించబడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 18 నుండి 40 సంవత్సరములగల నిరుద్యోగ 10వ /ఇంటర్ /ఎనీ డిగ్రీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పన శాఖాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియచేయుచున్నారు. జీతము 25000 రూపాయలు కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోగలరు. సంప్రదించవలసిన నెంబర్ కీర్తి వాణి హెచ్ ఆర్ ,సెల్ నెంబర్: 9652728006.సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు అని జిల్లా ఉపాధికల్పనశాఖాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియ చేశారు



# నిరుపేదలను బ్రతికిస్తున్న హరీష్ రెడ్డి సేవలు!!

● ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ● బాధిత కుటుంబాలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న విహెచ్ఆర్ ● నిస్వార్థంగా, పారదర్శకంగా సమాజం అబ్బురపోయే కార్యక్రమాలు





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గ ప్రాంతంలోని నిరుపేదలను బ్రతికిస్తున్నవి హరీష్ రెడ్డి సేవలు. తాజాగా ఈ మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ 21, 22వ డివిజన్లలోని పలు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి. బాధిత కుటుంబాలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న విహెచ్ఆర్ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. నిస్వార్థంగా, పారదర్శకంగా సమాజం అబ్బురపోయే కార్యక్రమాలు చేపట్టిన ఫౌండేషన్ అధినేతను పలువురు ప్రశంసించారు అలాగే బాధిత కుటుంబాల సభ్యులు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం హరీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..... పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే అవకాశం కలిగించడం ఆ పూర్వజన్మ సుకృతంగా, దైవ ఆజ్ఞగా భావిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలు, ఆపన్న హస్తం కోరే వారికి వి.హెచ్.ఆర్. ఫౌండేషన్ ఎల్లవేళలా తోడుగా నిలుస్తుంది అని అన్నారు. మంచి ఆలోచనలతో సాగుతున్న సేవా కార్యక్రమాలు తనకు ఆత్మసంతృప్తిని కలిగిస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమాలలో కృష్ణ స్వామి, మేకల రామస్వామి, పోశం, వంశీకృష్ణ, రామ్, సురేష్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో మందులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న రోగులు.

**డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ ఆగ్రహం**



**కూకట్ పల్లి,డిసెంబర్ 18(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైద్య, ఆరోగ్యశాఖలో మందులు లేక బస్తీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. . కూకట్ పల్లి డివిజన్, హనుమాన్ నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో కేంద్ర ప్రభుత్వం నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా స్థాయిలో ఏర్పడిన అవగాహన లోపం వల్ల ఆసుపత్రికి తగిన విధంగా మందులు,అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 121వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వంలో నిధుల లేమి కారణంగా మందులు తీసుకురావడానికి కూడా డబ్బులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో తగిన సిబ్బంది కూడా లేకపోవడం వల్ల ప్రజలకు సరైన వైద్యం అందక కాలనీవాసులు ప్రైవేట్ ఆస్పత్రిని వెళ్లే స్తోమత లేక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల వల్ల కాలం వెళ్లదీస్తున్న కాలనీవాసులు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మందులు వైద్యుల కొరత లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు రెడ్డి శ్రీకాంత్ యాదవ్,అధ్యక్షుడు కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మహిళలు, కవిత, సంధ్య,రజిని, తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# డివైడర్ను ఢీ కొట్టి బోల్తా కొట్టిన కారు

**ఇద్దరికి గాయాలు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,డివైడర్ను ఢీ కొట్టి బోల్తా కొట్టిన కారు ఇద్దరికి గాయాలు పాలయ్యారు ఖమ్మం నుంచి పాల్వంచ వెళు తున్న కారు సుజాతనగర్ ధనవంత్రి కాలేజ్ సమీపంలో రోడ్డు డివైడర్ కు తగిలి టిజి29ఎ2328 గల కారు బోల్తా పడింది అందులో ప్రయాణం చేస్తున్న ఆర్ చంద్రమ్మ వయసు 60 సం,, తలకు గాయం అయ్యింద ఆర్ కిరణ్ నడుము దగ్గర బలమైన గాయం అయింది స్థానికులు 108 కి సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న సుజాతనగర్ అంబులెన్స్ వెంటనే అతి తక్కువ టైంలో సంఘటన ప్రదేశంకు చేరుకొని క్షతగాత్రులను తగు ప్రథమ చికిత్స అందించి వెంటనే దగ్గరలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించారు అంబులెన్స్ లో ఉన్న ఎమర్జెన్సీ టెక్నీషియన్ పోతురాజు నరేందర్ ను పైలట్ కురసం సాయికిరణ్ లను స్థానిక ప్రజలు అభినందించారు

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. 1.యాక్సిడెంట్ కేసులు2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ పన్డ్ కేసులు5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**నూజివీడు, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు కార్యాలయంలో గురువారం రోడ్ సేఫ్టీ భద్రత గురించి ఎవర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా మైలవరం బెస్ట్డ్రైవింగ్ స్కూల్ స్కూల్లో ట్రైనింగ్ పొందుతున్న విద్యార్థులు మరియు ట్రైనింగ్ పూర్తి అయిన విద్యార్థులు కార్యక్రమమునకు హాజరైనారు ముఖ్యంగా ఈ కార్యక్రమంలో డిబి స్కిల్స్ మరియు స్కిల్ ఇండియా కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా హెవీ లైసెన్స్ 30 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు వారు బెస్ట్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణా తరగతులకు హాజరవుతున్నారు రోడ్డు భద్రత నియమాలు రోడ్డు శిక్షణ గురించి వారు లైసెన్సు తీసుకునేటప్పుడు పాటించవలసిన భద్రత గురించి డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి పూర్తి అవగాహన కల్పించుట కొరకు ఈరోజు నూజివీడు కార్యాలయంలో వారికి శిక్షణ అనేది నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ అన్నపూర్ణ కార్యాలయం కు వచ్చిన విద్యార్థులకు రోడ్ సేఫ్టీ నియమాలను డ్రైవింగ్ స్కూల్ ఇన్చార్జి జమలయ్య శిక్షణ విద్యార్థులకు రోడ్డు యొక్క భద్రత గురించి రోడ్డు మీద జరిగే యాక్సిడెంట్లు గురించి డ్రైవర్స్ తీసుకోవలసిన జాగ్రత్తలు వారు పాటించాల్సిన నియమాలను గురించి చక్కగా వివరించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని కార్యాలయ సిబ్బంది ట్రైనింగ్ పొందుతున్న విద్యార్థులకు వారు నేర్చుకోవాల్సిన విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు పక్కన ఉండే సైన్ బోర్డులను అవగాహన కలిగి ఉండి కాషన్స్ జాగ్రత్తగా పాటిస్తే మనం ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సేఫ్టీ గా డ్రైవింగ్ చేయవచ్చని, డ్రైవింగ్ విషయంలో అవగాహన లేకపోతే ఎంతోమంది యాక్సిడెంట్లకు గురికావడమే కాకుండా క్షతగాత్రులుగా మారుతున్నారు, కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కార్యాలయ సిబ్బంది వారికి వివరించారు.

# ఎడిటోరియల్

## జనసేన పంచ వ్యూహం...గురి తప్పదంతే !

కురుక్షేత్ర యుద్ధంలో పద్మవ్యూహం ఎంతలా పాపులర్ అయిందో అందరికీ తెలుసు. అలాగే రాజకీయ కురుక్షేత్రంలో ఎన్నో వ్యూహాలు ఎత్తులు వేయాల్సి ఉంటుంది. జనసేన ఏపీ రాజకీయాల్లో ప్రధాన రాజకీయ పక్షంగా ఉంది. వీలు చూసుకుని తమ స్థాయిని పెంచుకుని మరింతగా పటిష్టం కావాలని చూస్తోంది. దాంతో ఆ పార్టీ ఇపుడు పూర్తిగా సంస్థాగతమైన వ్యవహారాల మీద ఫుల్ ఫోకస్ పెట్టేసింది అని వార్తలు వస్తున్నాయి. ఒకనాడు జనసేన మీద ఏదైతే ఆరోపణలు విమర్శలు ఉన్నాయో వాటి అన్నింటికీ చెక్ పెడుతూ జనసేన తనదైన వ్యూహంతో గురి తప్పకుండా దూసుకుని పోవాలని చూస్తోంది అంటున్నారు : పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా ఉంటూ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఎక్కువ సమయం అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉంటారు. కాబట్టి తనకు బదులుగా ప్రభుత్వ పార్టీ వ్యవహారాలను చూసేందుకు ఇంచార్జి నేతను నియమించుకున్నారు. అయితే ఒకరికే అవకాశం ఇస్తే మిగిలిన వారిలో అసంతృప్తి చెలరేగి అది వేరే విధంగా సంకేతాలు ఇస్తోంది. దాంతో సమిష్టి బాధ్యతగా ఫైవ్ మెన్ కమిటీని అక్కడ ఆయన నియమించి పార్టీని సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నారు. ఈ కమిటీలో సీనియర్లు పనిచేసే వారు అంతా ఉన్నారు. దాంతో వీరంతా కో ఆర్డినేషన్ తో పనిచేస్తున్నారు. ఇక జనసేన అనేక రకాలైన కారణాల వల్ల 2024 ఎన్నికల్లో 21 సీట్లకే పరిమితం అయింది. అయితే సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో సీట్లు గెలుచుకుని కూటమిలో టీడీపీ తరువాత రెండవ బలమైన మిత్రపక్షంగా ఉంది. ఇక 2029 నాటికి ఈ సీట్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలని చూస్తోంది. అంటే 42 అన్న మాట. మరి సీట్లు కొత్తవి డిమాండ్ చేయాలి అంటే సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సి ఉంది. అందుకే జనసేన తన పార్టీని మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో పటిష్టం చేసే పనిలో ఉంది అని అంటున్నారు. : జనసేన తన పార్టీని బలోపేతం చేసుకోవడం లేదని విమర్శలు ఇంతకాలం వినిపించాయి. ఇపుడు అలాంటి చాన్స్ లేకుండా జనసేన ముందుకు సాగాలని చూస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న కమిటీలను మొత్తంగా రద్దు చేసింది. వాటి స్థానంలో తొందరలో కొత్తగా గ్రామ వార్డు నుంచి గ్రామం మండలం, నియోజకవర్గం జిల్లా ఇలా అన్ని చోట్లా పటిష్టం చేసుకునేందుకు ఫైవ్ మెన్ కమిటీలను ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. ఈ ఫైవ్ మెన్ కమిటీలలో పార్టీలో మొదటి నుంచి పనిచేస్తున్న వారితో పాటు సీనియర్లు సామాజిక వర్గం రాజకీయ కోణంలో చూసుకుంటూ సమర్ధులు అయిన వారికి చోటు ఇవ్వాలని చూస్తున్నారు. ఈ విధంగా ప్రతీ చోటా ఇంచార్జిని పెట్టి ఫైవ్ మెన్ కమిటీతో సమిష్టి నిర్ణయాలు తీసుకునేలా చేయడం ద్వారా పార్టీ నిర్మాణాన్ని కొత్త పుంతలు తొక్కించాలని జనసేన ఆలోచిస్తోంది. దీని వల్ల అందరికీ అవకాశాలు వస్తాయని అదే సమయంలో పార్టీ ఎటూ అధికారంలో ఉంది కాబట్టి మరింతగా పుంజుకుని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి ఎదిగేందుకు వీలు ఉంటుందని భావిస్తున్నారు. స్థానిక ఎన్నికలకు కూడా ఈ ప్రయోగం బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్ పాషా కి ఆత్మీయ వీడ్కోలు







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అధికారంలో కాకుండా ఆత్మీయత తో తన కింది స్థాయి సిబ్బందితో విధులు నిర్వహింప జేసిన విజయవాడ పశ్చిమతహసీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా కి సిబ్బంది గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఇటీవలే ప్రభుత్వ ఉత్తర్వులు తొ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి ని పొంది వెళుతున్న ఇంతియాజ్ పాషా కి డిప్యూటీ తహసీల్దార్ ఆర్ రాణి ఆధ్వర్యములో ఆర్ ఐ హరీష్, సర్వేయర్ రవితేజ, సీనియర్ వి ఆర్వో సిరివెన్నల, మల్లికార్జున లు తొ పాటు పలువురు వీఆర్వోలు,మరియు ఆఫీస్ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్బముగా పశ్చిమ తహసీల్దార్ గా పాషా మాట్లాడుతూ భారీ వరదలు ముంచెత్తిన సమయములో ప్రజల ను సమాయత్తం చేసి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తమ తమ చిత్తశుద్ధితో, అనుభవంతొ నివారించి అందరి మన్నన్నలు పొందిన ఘనత తమ సిబ్బందికి దక్కుతుందన్నారు. అలాగే పున్నమి ఘాట్ లో ప్రభుత్వ అధికార కార్యక్రమలు, మరియు దసరా వుత్సవాలు ఘనముగా నిర్వహించి భక్తులు మరియు అధికారుల మన్నన పొందేరు..ఈ జ్ఞాపకలను గుర్తు చేసుకుంటూ భవిషత్తులో ఇంకా ఎన్నో ప్రభుత్వ ఉన్నత పదవులు నిర్వహించడానికి ఈ సేవలు సోపానాలు గా తనకు ఉంటాయన్నారు. సిబ్బంది సహకారాన్ని మరువలేనని మంచి జ్ఞాపకాలను తనతో తీసుకెళుతున్నానని ఇంతియాజ్ పాషా హర్షం వ్యక్తం చేశారు. సిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## వార్తా ప్రభ కథనానికి స్పందించిన ఆసుపత్రి సూపర్నెంట్ ఆశాలత

**మచిలీపట్నం డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి విభాగము లోని సిబ్బంది వీధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై వార్తా ప్రభ లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆసుపత్రి ఉన్నతాధికారులు. విధులపై అలసత్వం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని గురువారం హెచ్చరించిన సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నత అధికారులు. ఓపి విభాగంలో రోగులకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎటువంటి ఆటంకం కలగకుండా విధులను నిర్వర్తించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత సిబ్బందిని ఆదేశించారు.

# మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు వరకు ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మించండి

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి ఆకుల శ్రీనివాస్ వినతి**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ నగరంలో రద్దీని తగ్గించేందుకు వీలుగా మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు వరకు ఏడు కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ ఫ్లైఓవర్ ను నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేస్ మంత్రి నితిన్ గట్కరికి సీనియర్ రాజకీయ నాయకులు, సోషల్ వర్కర్ ఆకుల శ్రీనివాస్ కుమార్ ఒక వినతి పత్రం సమర్పించారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవన్లో కేంద్రమంత్రిని కలిసిన ఆకుల శ్రీనివాస్ ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. గతంలో సుమారు 700 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ ను నిర్మించేందుకు ఎన్ హెచ్ ఏ ఐ నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే విజయవాడ పశ్చిమ బైపాస్, ఓ ఆర్ ఆర్ నిర్మాణ ప్రతిపాదనల వలన ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఎన్ హెచ్ ఎ ఐ నిర్ణయించడం విజయవాడ నగర ప్రజలకు తీవ్ర నిరాశను కలిగించిందని మంత్రికి తెలిపారు. విజయవాడ నగరంలో ఇప్పటికే ట్రాఫిక్ సమస్య బాగా పెరిగిందని, ఈ ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణం వలన తమ ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశిస్తున్నారని చెప్పారు. చెన్నై - కోల్ కతా నేషనల్ హైవే (ఎన్.హెచ్ 65)పై ఉదయం, సాయంత్రం వేళల్లో మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు వరకు విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుందని ,రద్దీ కారణంగా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోతున్నాయని కేంద్రమంత్రికి ఆకుల శ్రీనివాస్ వివరించారు. ముఖ్యంగా మహానాడు జంక్షన్, రామవరప్పాడు రింగ్, ఎనికెపాడు, నిడమానూరు కూడలి ప్రాంతాల్లో రద్దీ విపరీతంగా ఉంటుందని, ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి విముక్తి లభించాలంటే మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు వరకు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణం ఒక్కటే ఏకైక మార్గమని మంత్రికి తెలియచేశారు. విజయవాడ నగరంలో ఉన్న ట్రాఫిక్ రద్దీని, ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో వెంటనే ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గతంలో హైదరాబాదులో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మెహదీపట్నం నుంచి శంషాబాద్ లోని విమానాశ్రయం వరకు సుమారు 11. 6 కిలోమీటర్లు పొడవైన పివి నరసింహారావు ఎక్స్ ప్రెస్ రహదారి ని 2009 లోనే ప్రారంభించడం జరిగిందని, తద్వారా అత్యంత వేగవంతమైన ప్రయాణానికి మార్గం మార్కం ఏర్పడిందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వివరించారు. ఇదే రీతిలో విజయవాడ నగరంలోనూ మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు వరకు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మించడం వలన ప్రజలకు, విజయవాడ నగరానికి ఎంతో మేలు కలుగుతుందని ఆకుల శ్రీనివాస్ తెలిపారు. కాగా తమ వినతి పై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పందిస్తూ విజయవాడకు మెట్రో రైలు ప్రాజెక్టు ఉన్నందున ఎలివేటెడ్ కారిడార్, మెట్రో రైల్ ప్రాజెక్టు కలిపి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఉందని మంత్రి తమకు తెలియజేసినట్లు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. అలాగే విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్నిని సైతం పార్లమెంట్ భవన్లో కలిసి ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణ విషయంపై ఆయనకు కూడా ఒక వినతిపత్రం అందజేసినట్లు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. దీనిపై ఎంపీ కేశినేని చిన్ని సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

# ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వేముల శ్యామలాదేవి రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, క్రీస్తు రాజపురం, గంగిరెద్దుల దిబ్బ, మహానాడు రోడ్డు ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గంగిరెద్దుల దిబ్బ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు ఖచ్చితంగా నిర్వహించాలని, పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్ లు మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతుందా లేదా అని ప్రతి రోజు నిర్ధారించుకోవాలని, ప్రత్యేకంగా కొండప్రాంతాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించుకుంటూ ఎటువంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలో గల అన్ని ప్రాంతాలలో ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు త్రాగునీరు పై ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని ఎక్కడైనా దుర్వాసన వస్తున్నది అని తెలిసినచో వెంటనే అది కలుషితముగా లేదా క్లోరిన్ కలిపిన నీరా అనేది తెలుసుకొని ఒకవేళ కలుషితం కానీ పక్షంలో అది క్లోరిన్ ద్వారా కూడా వాసన వస్తుందని ప్రజలను అవగాహన కల్పించాలని ఒకవేళ కలుషితమైన పక్షంలో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియ ప్రతిరోజు జరిగేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ లో శుద్ధమైన త్రాగునీరు మనం పంపిణీ ఎలా చేస్తున్నామో ప్రజల వద్దకు కూడా శుద్ధమైన తాగునీరు అంతే శుద్ధత తో వెళ్లేటట్టు నిర్ధారించుకోవాలని దానికి ఈ ప్రక్రియ ఎంతో అవసరం అని, దీనికి ఖచ్చితంగా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# పీపీపీతో ప్రైవేట్ యాజమాన్య చేతుల్లోకి రాష్ట్రం

**● విద్యా, వైద్య రంగాల ధారాదత్తం ● వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించాలి ● ప్రభుత్వ విశ్వవిద్యాలయాల నిర్వీర్యం ● విశాఖ ఉక్కు కూడా ప్రైవేట్‌కు కట్టబెట్టే చర్యలు ● సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజం**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలతో పాటు కీలక ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరించే ప్రమాదకర విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ –ప్రైవేట్–పార్టనర్‌షిప్ (పీపీపీ)పేరిట ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ప్రజా వ్యతిరేక చర్యని ఆయన తూర్పారబట్టారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలను పీపీపీ విధానంలో చంద్రబాబు ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. పీపీపీ విధానాన్ని వెంటనే రద్దు చేసి, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, తక్షణమే ప్రభుత్వం జారీజేసిన జీవోలు రద్దు చేయాలని నేతలు నేతలు నినదించారు. ఈ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. అనంతరం సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ ప్రసంగిస్తూ..ప్రభుత్వ భూములు, ప్రభుత్వ భవనాలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులతో నిర్మించిన వైద్య కళాశాలలను, చివరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం స్పష్టమైన ప్రైవేటీకరణేనని నొక్కిచెప్పారు. అటు..పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని చంద్రబాబు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ..వాస్తవంగా వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యారంగం పూర్తిగా ప్రైవేటీకరణ దిశగా వెళ్తోందన్నారు. ప్రాథమిక విద్యలో 70 శాతం, ఇంటర్మీడియట్ విద్యలో 80శాతం, ఇంజనీరింగ్ కళాశాలలలో దాదాపు 90 శాతం ప్రైవేటు సంస్థల ఆధీనంలో ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పక్కనపెట్టి గీతం, కేఎల్‌యూ, ఎస్‌ఆర్‌ఎం వంటి ప్రైవేటు విశ్వవిద్యాలయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. వైద్య రంగంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని, ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల పేద ప్రజలకు వైద్యం దూరమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఎయిమ్స్ వంటి ఆసుపత్రులు విజయవంతంగా పనిచేస్తున్నప్పుడు, పీపీపీ విధానానికి ఎందుకు వెళ్తున్నారని అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇది తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నమేనని అన్నారు. మరోవైపు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, రికార్డు స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్నా ప్రైవేటు సంస్థలకు లాభం చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగిస్తామని వెల్లడిరచారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వైద్య కళాశాలలకు సంబంధించిన జీవో నంబర్ 107, 108 ద్వారా పేమెంట్ సీట్ల విధానం తీసుకురావడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా ఏఐఎస్‌ఎఫ్ ఉద్యమించిందని గుర్తుచేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు ఈ జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు కొత్తగా జీవో నంబర్ 590 తీసుకువచ్చి వైద్య సీట్లను పూర్తిస్థాయిలో అమ్మకానికి పెడుతున్నారని విమర్శించారు. ఇది పేదవారి వైద్య విద్య హక్కును పూర్తిగా హరిస్తుందని అన్నారు. రాష్ట్ర మేధావుల ఫోరం నాయకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర హక్కుల కోసం మొట్టమొదటగా పోరాడింది..సీపీఐ పార్టీయేనని గుర్తుచేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అంశంలో సీపీఐ ముందుండి ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ప్రైవేటీకరణ విధానాల ముసుగులో వల్ల రాష్ట్రాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. సీపీఐ ఎన్టీఆర్‌జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ, పీపీపీ పేరుతో అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవంగా డబ్బున్నవారికే రాజ్యమేనన్న పరిస్థితి నెలకొందన్నారు. నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్యకళాశాలలను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వాటిని ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు వి.జాన్సన్‌బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలల విలువైన భూములతో సహా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమించినట్లు, రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ నిర్వహించిన యువగళం సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. పీపీపీ విధానం పేరుతో వైద్య విద్యను విక్రయించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని పునరుద్ఘాటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, పీపీపీ అంటే ప్రజల ఆస్తులను పీకడమేనని, దానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు తమ కార్మిక సంఘం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ధర్నాలో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర నాయకులు కరవది సుబ్బారావు, బుట్టి రాయప్ప, ఇన్సాఫ్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ అఫ్సర్, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరరావు, ఏఐవైఎఫ్ విజయవాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు, ఏఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, జగదీశ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాల నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గద్దె అనురాధ కి శుభాకాంక్షలు తెలియజేసిన రెడ్డిగూడెం టీడీపీ నాయకులు



**రెడ్డిగూడెం డిసెంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి )**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన శ్రీమతి గద్దె అనురాధ ని రెడ్డిగూడెం టీడీపి నాయకులు వారి స్వగృహంలో కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ,ఎన్టీఆర్ ఆశయాలు,చంద్రబాబు నాయుడు గారు విజన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకురాలుగా గద్దె అనురాధ నిలుస్తున్నారనీ,ఆమె నాయకత్వంలో ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ మరింత బలోపేతమై రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాక్షించారుఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ,తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడిమర్ల.కిరణ్ కుమార్ రెడ్డి రెడ్డిగూడెం మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెద్దబాబు) డిసి చైర్మన్ నరెడ్ల.బాలకృష్ణారెడ్డిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ సభ్యులు ఉయ్యూరు.రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక పోటీల్లో కెబిఎన్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల విశ్లేషక్ 2 కె 25 పేరుతో పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నిర్వహించిన అంతర కళాశాలల సాంస్కృతిక పోటీల్లో తమ విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాల్లో బహుమతులు గెలుచుకున్నట్లు కె.బి.ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. గురువారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జానపద నృత్య విభాగంలో తమ విద్యార్థులు అలీ, హాసిని, బాలు, సుధీర్ ప్రథమ బహుమతి పొందినట్లు చెప్పారు. శాస్త్రీయ నృత్య విభాగంలో వై.కావ్య ద్వితీయ బహుమతి, రీల్స్ మేకింగ్ పోటీలో సాయిలత, శ్రావ్య, గౌతమి, నిఖిత, తన్మయి ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు చెప్పారు. విజేతలను కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, డ్రమటిక్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ మణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం వి ఎస్ఎన్ మాల్, వాల్ట్ పబ్ గాయత్రీ నగర్ లో ఆకస్మికంగా తనిఖి నిర్వహించారు.విఎస్ఎన్ మాల్, వాల్ట్ పబ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బుక్ పెస్టివల్లో ఈ నెల 20 న పరివస్తు చిన్నయ్య సూరి జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ వ్యాకరణ కర్త, సుప్రసిద్ధ సాహితీవేత్త, మహా పండితులు దివంగత శ్రీమాన్ పరవస్తు చిన్నయ్యసూరి 219వ జయంతి వేడుకలను ఈ నెల 20 న ఘనంగా నిర్వహించ నున్నారు .చిన్నయ్య సూరి సాహితీ పీఠం అధ్యక్ష,కార్యదర్శులు టి.శోభనాద్రి, ఎస్పీ.శేషగిరి రావుల ఆధ్వర్యంలో శనివారం, సాయంత్రం 3 గంటల నుండి విజయవాడ బుక్ ఫెస్టివల్ గ్రంథాలయం లో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథి గా మాజీ మంత్రి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, విశిష్ట అతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు పాల్గొంటారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు, సాహితీ సింధు,జీవిపూర్ణచంద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, చిన్నయసూరి, చిన్నయ్య సూరి పదప్రయోగాలు అనే అంశాలపై ప్రసంగిస్తారు. రసభారతి సంస్థ అధ్యక్షులు జంధ్యాల పరదేశి బాబు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరుగుతుంది, తదనంతరంతెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న కవులు, రచయితలను సత్కరించటం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ఎస్ పి శేషగిరిరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్.ఐ.ఆర్.డి లో బ్రిక్స్ తయారీ పై ఎస్.హెచ్.జి మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

## ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 4వ బ్యాచ్





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎంపీ కేశినేని శివనాథ్ సారధ్యంలో కేశినేని ఫౌండేషన్ మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో బ్రిక్స్ తయారీ పై మూడు రోజుల శిక్షణ పొందేందుకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డికి వెళ్లిన 35 మంది ఎస్.హెచ్.జి మహిళలకు శిక్షణ తరగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. 4వ బ్యాచ్ గా వెళ్లిన వీరికి డిసెంబర్ 18 నుంచి 20 వరకు మూడు రోజుల పాటు బ్రిక్స్ తయారీ పై శిక్షణ వుంటుంది. వీరందరికి ముందుగా శిక్షణ తరగతుల గురించి అసోసియేట్ ప్రొఫెసర్ (సి.ఐ.ఎ.టి.ఎస్.జె –హెడ్) డాక్టర్ సి.కత్తిరేషన్, అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రమేష్ శక్తివేల్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఖాన్ వివరించారు. అనంతరం బ్రిక్స్ తయారీ శిక్షణలో భాగంగా గృహ నిర్మాణ రంగంలో ఆధునిక, పర్యావరణ హిత సాంకేతికాలపై అవగాహన పెంపొందించేందుకు సుస్థిర , అనుకూల గృహ నిర్మాణ సాంకేతికతను పరిచయం చేశారు.అలాగే (కంప్రెస్డ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్స్) తో పాటు ఇతర ఆధునిక గృహ నిర్మాణ పద్ధతులపై రూపొందించిన వీడియో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. అదేవిధంగా ఆర్.టి.పి లో ఏర్పాటు చేసిన సుస్థిర గృహ నిర్మాణ నమూనాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ నమూనాల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యయ నియంత్రణ, శక్తి సమర్థత వంటి అంశాలపై శిక్షణ కు వచ్చిన ఎస్.హెచ్.జి మహిళలు ప్రాక్టికల్ అవగాహన పొందారు. ఈమేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

## జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు జనార్ధన్ కు ధన్యవాదాలు



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 18( వార్త ప్రభ )** జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గత వారంలో పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి లోపం లు ఉండి శుక్లములు, పొరలు ఉన్నవారందరికీ బుధవారం రోజున ప్రత్యేక వాహనంలో 30 మందిని విజయవాడ శంకర్ నేత్రాలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు నిమిత్తం తీసుకొని వెళ్లి 29 మందికి ఆపరేషన్లు చేయటం జరిగింది. గురువారం అనిగండ్ల పాడు గ్రామమునకు ప్రత్యేక వాహనములో వారిని తీసుకొని రావటం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో మాకు జరిగిన ఆపరేషన్లు బాగా జరిగినవని, అన్ని విధాల తమకు అక్కడ అండగా ఉన్నారని,అన్ని వసతులు మాకు కల్పించడం జరిగిందని ప్రత్యేకంగా తొండపు దశరథ జనార్ధన్ కి తమందరం ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొర్రా వెంకటస్వామి కి ఘన నివాళి




**మచిలీపట్నం, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మొట్టమొదటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొర్రా వెంకటస్వామి 42వ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు ఘన నివాళు లర్పించారు.బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ సెంటర్లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అతికొద్ది కాలం మాత్రమే పని చేసినా ఆయన చాలా మంచి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. కోన, పల్లెతుమ్మలపాలెం, గరాల దిబ్బలకు మంచినీరు అందించిన మహానుభావుడు అన్నారు. ఈరోజుకి ఆయా గ్రామాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన న్యాయవాదిగా అనేకమంది పేదలకు న్యాయం జరిగేటట్టు చాలా కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా పూల మొక్కలు నాటి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. బందరు నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు పల్లపాటి వెంకట్రావు( చిన్నబాబు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ప్రముఖులు కొనకళ్ళ జగన్నాధం (బుల్లయ్య), బండి రామకృష్ణ, రొండీ కృష్ణ యాదవ్, వేమూరి నాగార్జున,బొర్రా విఠల్, గడ్డం రాజు, బొర్రా రమేష్, ఆరేపు లక్ష్మణరావు,బొర్రా నరసింహం, యాదవ్ సేవా సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మోపిదేవి తహసిల్దార్ ఎం.హరనాథ్ కు సత్కారం



**మోపిదేవి: అవనిగడ్డ: డిసెంబర్ 18(వార్తాప్రభ ప్రతినిధి)**ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించినందుకు మోపిదేవి తహసిల్దార్ యం హరినాథ్ ను రావివారిపాలెం(మోపిదేవి) పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు.గురువారం ఉదయం మోపిదేవి రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ను కలిసి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వెంకటాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో 90% పైగా వరి కోతలు యంత్రము ద్వారా పూర్తిచేయగా, రైతులకు అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి నగదు చెల్లించడం జరిగింది అన్నారు. రైతులకు అవసరమైనంత మేర గోనెసంచులు, టార్పాలిన్లు పంపిణీ చేయడం , వాహనాలు సమకూర్చి ధాన్యాన్ని సకాలంలో రైతు సేవా కేంద్రం నుండి మిల్లు కు తరలించేలా పూర్తిస్థాయిలో సహకరించిన తాసిల్దార్ కు పిఎసిఎస్ చైర్ పర్సన్ శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసి శాలువా, పూలమాలలతో సత్కరించారు.

## కోటి సంతకాల పేరుతో జగన్ హై డ్రామాలు

### మెడికల్ కాలేజీ లపై జగన్ విష ప్రచారం.
### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కోటి సంతకాల పేరుతో జగన్ హైడ్రామాలు ఆడుతున్నాడని, మెడికల్ కాలేజీల విషయంలో తమ ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేయడంతో దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోటి సంతకాల హడావుడి జగన్ ఆడుతున్న నాటకమని ప్రజల్ని మోసం చేయటమే కదా? అని విమర్శించారు పేదలకు వైద్య విద్యను ప్రభుత్వం దగ్గర చేస్తుందని పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలపై వాస్తవాలు పేదలు తెలుసుకొని వైసిపి నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. పీపీపీ మెడికల్ కాలేజీ లపై జరుగుతున్న అసత్య ప్రచారం సిగ్గుచేటు అన్నారు సంక్షేమమే చంద్రబాబుగారి ధ్యేయమని చంద్రబాబునాయుడు ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో (పీపీపీ) మెడికల్ కాలేజీలను నిర్మించి, పేద విద్యార్థులకూ వైద్య విద్యలో అవకాశాలు పెంచే దిశలో చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు. పీపీపీ విధానంలో అదనంగా 220 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు పెరుగుతాయని ఇందులో 110 మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో పెరుగుతాయని రెండేళ్లలోనే కాలేజీ నిర్మాణాలు పూర్తి అయి 1750 సీట్లు మన విద్యార్థులు పొందుతారని ఆయన తెలిపారు. జగన్ చేసిన పద్ధతిలో అయితే కాలేజీల నిర్మాణాలు పూర్తవడానికి 15 ఏళ్లు పడుతుందని. పీపీపీ ఆసుపత్రులలో ఆధునిక వైద్య పరికరాలతో మెరుగైన వైద్యం పేదలకు దక్కుతుందని పేదలకు మంచి వైద్యం కల్పించడమే చంద్రబాబు సంకల్పమని ఆయన తెలిపారు. జగన్ ది మొసలి కన్నీరు మాత్రమే పీపీపీ విధానంలో ప్రభుత్వమే వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రుల యాజమాన్యాన్ని కొనసాగిస్తుందని, ప్రైవేట్ భాగస్వామి కేవలం మౌలిక సదుపాయాలు మరియు నిర్వహణలో సహాయం కల్పిస్తుందని ముఖ్యంగా, 50 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలోనే ఉంటాయని, దీని ద్వారా ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉంటుందని పీపీపీ విధానంలో సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ప్రైవేట్ రంగ నిపుణుల సహకారంతో వేగవంతమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని సాధిస్తుందని పీపీపీ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఆయుష్మాన్ భారత్ పథకాల లబ్ధిదారుల కోసం కేటాయించబడతాయని. దీని ద్వారా మెరుగైన ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యు ఎస్ విద్యార్థులకు రిజర్వేషన్ విధానాలు యథాతథంగా కొనసాగుతాయని. కన్వీనర్ కోటా ద్వారా జరిగే ప్రవేశాలు కూడా ప్రభుత్వ కళాశాలల్లో మాదిరిగానే జరుగుతాయని ఆయన తెలిపారు. కన్వీనర్ కోటా సీట్లకు ఫీజును ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ పరిమితం చేసిందని. ప్రైవేట్ భాగస్వాములు ఈ ఫీజు నిర్మాణాన్ని మార్చలేరని ఆయన తెలిపారు. విద్యానాణ్యత పెరుగుతుందని ఆయన తెలిపారు. పీపీపీ వైద్య కళాశాలు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉంటాయని మరియు ఎన్ ఎం సీ పాఠ్య క్రమం మరియు ప్రమాణాలకు అనుసరిస్తాయని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలకు పోలిస్తే కూటమి ప్రగొట్టవుతారాన్ని హైబ్రిడ్ విధానంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా రూపొందించిందని ఆయన తెలిపారు కర్ణాటక ఉత్తర్ ప్రదేశ్ మరియు ఝూర?ండ్ వంటి రాష్ట్రాల అనుభవాలను పరిగణంలోకి తీసుకుని అక్కడ ఎదురైన సమస్యలను నివారించేలా చర్యలు తీసుకుని ఆయన తెలిపారు.

## సి.ఐ.టి.యు. చలో విశాఖ పోస్టర్ విడుదల



**కృత్తివెన్ను డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభను జయప్రదం చేయాలని బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో వివిధ ప్రజా సంఘాలు కలిసి సిఐటియు చలో విశాఖ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల సిఐటియు కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ జనవరి 4 2026 చలో విశాఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలిసి లేబర్ కోడెలను సవరణ చేసి కొత్త చట్టాలు తెస్తుందని దీనిని కార్మికులందరూ వ్యతిరేకిస్తున్నారని పాత చట్టాలనే యధాతధంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు మరియు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని, స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులను రెగ్యుల రైజ్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ సంక్షేమ బోర్డు యధాతధంగా కొనసాగించాలని, ఆయన డిమాండ్ చేశారు. మరియు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తొలగించే ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు. రైతు సంఘం నాయకులు లంకదాసు అజయ్ ఘోష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తానా అంటే కూటం ప్రభుత్వం తందాన అన్నట్లు చేస్తుందని లేబర్ కోడెలను రద్దుచేసి కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా చేతుందని, తక్షణమే సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేసి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వంగల రాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి, సాహిద్, కృష్ణ, బొడ్డు నాగరాజు, ఎం. ప్రసాద్, కే. నాగభూషణం, బి. నాగేంద్ర కుమార్, చంద్రశేఖర్ తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ అవార్డు గర్వకారణం.

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ: డిసెంబర్ 18(వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ది ఎకనామిక్ టైమ్స్ ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ – 2025' అవార్డును ప్రకటించడం గర్వకారణమని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గత 18నెలల్లో రాష్ట్రానికి దాదాపు రూ.10.7లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించి రికార్డు సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి నిజమైన సీఈఓగా పాలనలో వేగం, పారదర్శకత, టెక్నాలజీని జోడించి ఒరిజినల్ సీఈఓ ముఖ్యమంత్రిగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారని తెలిపారు. రాష్ట్ర రాజధాని నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతిని ఉద్యోగాల కల్పనకు నిలయంగా మార్చడమే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న ప్రస్థానానికి దక్కిన గౌరవంగా ఈ అవార్డు నిలుస్తుందన్నారు. ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి, అభివృద్ధికి దక్కిన గుర్తింపుగా, తెలుగు ప్రజలకు, తెలుగుజాతికి దక్కిన గౌరవంగా నిలుస్తుందని బుద్ధప్రసాద్ తెలిపారు.

## బీఎ6 బైక్‌లపై త్వరలో మెకానిక్‌లకు శిక్షణ

**గుడ్లవల్లేరు:డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సాంకేతిక పరిజ్ఞానం ఊపందుకుని అభివృద్ధి పథంలో ఉరకలు వేస్తున్న ఈ తరుణంలో బీఎ6 బైక్‌లు మార్కెట్‌లో దూసుకుపోతున్నాయని వరుణ్ బజాజ్ గుడివాడ షోరూమ్ మేనేజర్ కిశోర్ అన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలంలోని మెకానిక్‌లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అత్యిథిగా కృష్ణాజిల్లా బైక్ మెకానిక్‌ల సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు(బుజ్జి) విచ్చేశారు. బీఎ6 వెహికల్ గూర్చి వివరించటమే ఈ సమావేశ ముఖ్యోద్దేశ్యమని మేనేజర్ కిశోర్ తెలిపారు. మెకానిక్‌ల యూనియన్ సభ్యులందురు కూడా బీఎ6 వెహికల్‌పై బేసిక్ ట్రైనింగ్ ఇవ్వమని అడిగారు. దీనికి గాను వరుణ్ బజాజ్ మేనేజ్‌మెంట్ వారు వీలైనంత త్వరలో ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెడతామని చెప్పారు. ఇందులో మెకానిక్‌ల యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, జిల్లా సెక్రటరీ జానీ, జాయింట్ సెక్రటరీ సుభాని, గుడ్లవలేరు మండల యూనియన్ ప్రెసిడెంట్ సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ రాజారావు, సెక్రటరీ ఫరుద్, యూనియన్ నాయకుడు సిహెచ్.ఉపేంద్ర, సభ్యులందరు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం

### పల్స్ పోలియో సిబ్బందికి పలు సూచనలు...
### వైద్యాధికారి డా.. మెహతాబ్





**చేజర్ల డిసెంబర్ 18 (వార్తాప్రభ)** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో పై చేజర్ల పిహెచ్సిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశములో పి.హెచ్.సి వైద్యధికారి శ్రీమతి డా.షేక్ మెహతాబ్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం మండల వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు.మండల పరిధిలోని 0 నుండి 5 సంవత్సరాల గల 3376 మంది పిల్లలందరికి 100 శాతం టీకాలు వేయాలని అలాగే సంచార కుటుంబాలు మరియు హైరిస్క్ ఏరియా పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఒక్క బిడ్డ కూడా మిస్ కాకుండా టీకాలు వేయాలని సిబ్బందికి అవాహన కల్పించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో చిత్తలూరు వైద్యధికారి డా.నవీన్ సిహెచ్ఓ మరియు వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలీ స్వచ్ఛంద సేవ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఉద్యోగుల గ్రీవెన్స్ వాయిదా - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈనెల 19వ తేదీ శుక్రవారం జరగవలసిన ఉద్యోగుల గ్రీవెన్స్ ను 22 వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.. డిసెంబర్ 19వ తేదీన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం (డిఆర్ సి) నిర్వహిస్తున్నందున ఉద్యోగుల గ్రీవెన్స్ దినాన్ని వచ్చే సోమవారం 22 వ తేదీ ఉదయం 9:30 గంటలకు కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. కావున జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు ఈ మార్పు విషయం గమనించవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.


## ఘనంగా వెంకటస్వామి వర్ధంతి.




**మచిలీపట్నం డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మొట్టమొదటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొర్రా వెంకటస్వామి 42వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ సెంటర్లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అతికొద్ది కాలం మాత్రమే పని చేసినా ఆయన చాలా మంచి పనులు చేశారని కోన, పల్లెతుమ్మలపాలెం, గరాలదిబ్బలకు మంచినీరు అందించిన మహానుభావుడు అని ఇప్పటికీ ఆయా గ్రామాల ప్రజలగుండెల్లో శిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన న్యాయవాదిగా అనేకమంది పేదలకు న్యాయం జరిగేటట్టు చాలా కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా పూల మొక్కలు నాటి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి వెంకట్రావు( చిన్నబాబు) కొనకళ్ళ జగన్నాధం (బుల్లయ్య) బండి రామకృష్ణ,రొండీ కృష్ణ యాదవ్, వేమూరి నాగార్జున, గడ్డం రాజు బొర్రా రమేష్, ఆ రేపు లక్ష్మణరావు,బొర్రా నరసింహం, బొర్రా విఠల్, యాదవ్ సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మ్యాక్స్ సెల్ సేవలు ప్రారంభం

## తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కె.వి నాగేశ్వరరావు



**విస్సన్నపేట డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక వైభవ జ్యూయలరీ మార్ట్ నందు మ్యాక్స్ సెల్ గోల్డ్ టెస్టింగ్ మిషన్ ను తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కె.వి నాగేశ్వరావు ప్రారంభించారు. బంగారపు ఉంగరం టెస్టింగ్ మిషన్ లో పెట్టినప్పుడు 9.16 బంగారం వన్నె శాతం తెలియజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ వి గిరిధర్, కే శ్రీనివాసరావు, గోళ్ళ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శిరిడి సాయిబాబా బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శనీయం

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 18 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ క్యాలెండర్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు.శిరిడీ సాయిబాబా బోధనలు సర్వమానవాళికి ఆదర్శమని,శ్రద్ధ సబూరి అనే సాయిబాబా సందేశం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సామాజిక ఐక్యత,సేవాభావాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రాంత ప్రజల శ్రేయస్సు,శాంతి, సుఖసంతోషాలతో నిండిన జీవితం కోసం సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ,ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ బొంత వెంకట నరసింహ మూర్తి,కార్యదర్శి భిక్షాల రావు, కోశాధికారి ఫణి కిషన్,ఆలయ కమిటీ సభ్యులు రమణి,విశాలాక్షి,సదానంద్,బండ రామ రెడ్డి, అశోక్ రాజు,మహేష్, ముక్తేశ్వర రావు,సుబ్రమణ్యం, ఫణీంద్ర,అశోక్,సత్య నారాయణ ,సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,ఈశ్వరయ్య,అరుణ్, తిరుపతి,రాజు,శ్రీను,గోవింద్,ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు,భక్తులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి వద్ద క్లోవర్ లీఫ్ జంక్షన్ ఏర్పాటు చేయాలి


## - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీలు శివనాథ్, పురంధేశ్వరి విజ్ఞప్తి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** గొల్లపూడి వద్ద చెన్నై - కోల్ కతా (ప్రస్తుత పశ్చిమ బైపాస్) రహదారి విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి క్రాస్ అయ్యే ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని క్లోవర్ లీఫ్ జంక్షన్ ఏర్పాటు చేయాలని విజయవాడ, రాజమహేంద్రవరం ఎంపీలు కేశినేని శివనాథ్ (చిన్ని), దగ్గుబాటి పురంధేశ్వరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, జిల్లా ఇన్ చార్జి మంత్రి సత్య కుమార్ తో కలిసి కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం సమర్పించారు. విజయవాడ పశ్చిమ బైపాస్ కు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. విజయవాడ నగర ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గన్నవరం విమానాశ్రయం కేసరపల్లి (ఎన్ హెచ్ - 16) నుంచి బీబీ గూడెం మీదుగా విజయవాడ పశ్చిమ బైపాస్ కు కలిసేలా రోడ్డును నిర్మించాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాలా), జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ), టీడీపీ సీనియర్ నాయకుడు జాలిపర్తి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ కు ఇరువైపులా డ్రైయినేజీ నిర్మించాలి

## - కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు మైలవరం కూటమి నేతల వినతి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి పాల ఫ్యాక్టరీ వరకు రైల్వే ట్రాక్ కు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించాలని మైలవరం నియోజకవర్గ కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాలా), జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి పాల ఫ్యాక్టరీ వరకు రైల్వే ట్రాక్ వెంబడి సరైన డ్రెయినేజీ, క్రాస్ డ్రెయినేజీ వ్యవస్థలు లేకపోవడం వల్ల మురుగునీరు, వర్షపు నీరు పారుదల లేక నిల్వ ఉండి రైల్వే కారిడార్ దెబ్బతింటోందని వివరించారు. గ్రామాల్లో పొలాలు, స్థలాల్లో నీరు నిల్వ ఉండి నష్టం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే విజయవాడ రైల్వే స్టేషన్ పై ఒత్తిడి తగ్గించేందుకు గొల్లపూడి బల్బ్ లైన్ల వద్ద రైల్వే స్టేషన్ ను విస్తరించాలని, కొండపల్లి రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం మంత్రి వైష్ణవ్ ను దుశ్శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో టీడీపీ సీనియర్ నాయకుడు జాలిపర్తి గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో బీసీలకే డిప్యూటీ సీఎం పదవిని ఇవ్వాలి

## సినీ సీనియర్ నటుడు సుమన్



**కాకినాడ, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ కులాల అభ్యున్నతికి ప్రభుత్వాలు పనిచేయాలని వారికి విద్యా,ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించడంతో పాటుగా ఉభయ తెలుగు రాష్ట్రలలో బీసీ కులాలకే డిప్యూటీ సీఎం పదవిని కేటాయించాలని సీనియర్ సిని నటుడు సుమన్ పేర్కొన్నారు. కాకినాడలోని వీర కమల్ థియేటర్ ప్రాంగణంలో రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో సంకల్ప సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన సుమన్ కు రాష్ట్ర బబీసీ సంఘం నాయకులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ యనమదల రవి అధ్యక్షత వహించగా సుమన్ ముఖ్య అతిధిగాను,రాష్ట్ర బీసీ సంఘం ప్రెసిడెంట్ శౌంటి నాగరాజు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ భారత రాజ్యంగంలో బాబాసాహేబ్ అంబేద్కర్ బీసీ కులాలలకు రిజర్వేషన్ కల్పించిన స్వాతంత్రం వచ్చి 78 గడుస్తున్నా కొన్ని కులాలకు రాజ్యాధికారం దక్కలేదని అటువంటి కులాలను గుర్తించి వారికి రాజకీయ ప్రాదాన్యతను కల్పించేందుకు అన్ని రాజకీయపార్టీలు కృషి చేయాలన్నారు. మఉభయ తెలుగు రాష్ట్రలలో బీసీల్లో అభ్యున్నతికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సంఘం ప్రెసిడెంట్ శౌంటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలను కలుపుకుని కులాలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ దక్కే విదంగా కృషి చేస్తానన్నారు. అనంతరం యనమదల రవి, శౌంటి నాగరాజు, సంఘం నాయకులు సుమన్ కి సాలువాలు కప్పి భారీ గజ మాలలు వేసి ఘనంగా సత్కరించి బీసీ రత్న అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కర్రి గోపాలకృష్ణ,మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు, రాయుడు నాగేశ్వరరావు,పెంకే రాజు,సర్పవరం గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు చిన్నా, కొండా వినాయక్, ఆవుపాటి ఉమాశంకర్, అనసూరి సతీష్, శివాజీ, బీసీ నాయకులు పెంకే వెంకటలక్ష్మీ, అనసూరి రాజకుమారి, శాంతి, కోటా నాగలక్ష్మీ, పెంకే శివప్రసాద్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యకుమార్ కాకినాడ జిల్లా అధ్యక్షులు విన్నకోట వెంకటేష్, గౌరవ అధ్యక్షులు కొమ్మన తాతారావు పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అవగాహన... క్షేత్ర సందర్శన





**నూజివీడు, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మండల పరిధిలోని రావిచెర్ల, బోర్వంచ గ్రామాలలో, నూజివీడు మండలంలో, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు మరియు క్షేత్ర సందర్శన చేయడం జరిగింది . ఈ సదస్సుకు నూజివీడు మామిడి పరిశోధన స్థానం నుంచి డాక్టర్ బి కనకమహాలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త పాల్గొని మాట్లాడుతూ మామిడి తోటల్లో పూతల మొదలవుతున్నవి కాబట్టి తోటలు కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే పోటాష్ 5 గ్రాములు, జింక్ మరియు బోరాన్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి, నీటిలో కరిగే గంధకం 3గ్రాములు లీటర్ నీటికి కలిపి తోటలకు పిచికారి చేయాలని సూచించారు.లితోటలలో చెట్లకు ఎండుకొమ్మలు లేకుండా తీసివేయాలి. రసం పీల్చే పురుగులు అనగా తేనెమంచు గాని తామర పురుగు గాని గమనించిన ఎడల ఇమ్మిడోక్లోఫ్రెడ్ 0.3 మిల్లీ ం పీఫ్రోనిల్ 2 మిల్లీ ం సాఫ్ లేదా క్లోరోతరోనిల్ 2 గ్రాములు లీటరు నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు.రైతులు ముందస్తుగానే పండు ఈగ నివారణకు ఎర్రలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ పండు ఈగ ఎర్రలు మామిడి పరిశోధనా స్థానంలో రైతులుకి అందుబాటులో ఉంటాయని తెలియచేసారు..అలాగే కాయ కవర్లను తొడిగి మామిడి ఎగుమతులు ఈ ప్రాంతం నుండి పెంచాలని బోధించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారీణ అర్. హేమ మాట్లాడుతూ మామిడి కవర్లకు రాయితీ ఉన్నదని, ఒక ఎకరాకు 6000 కవర్లు ఇస్తామని మొత్తం ఖర్చు ?12,000 అవుతుందని, ఒక ఎకరాకు కవర్లకు 6000 మరియు కూలీలకు 2500 మొత్తం 8500 రాయితీ ఇస్తామని తెలిపారు. ఒక రైతుకి 5 ఎకరాముల వరకు అవకాశం ఉందని తెలియజేశారు. మామిడి రైతులు ఎగుమతులు ఇతర దేశాలకు పంపేలా రైతులకు ఉద్యాన శాఖ ఎప్పుడూ తోడుగా ఉంటుందని, దీనికి మామిడి రైతుల సహకారం కూడా కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు మరియు రావిచెర్ల సర్పంచ్ కాపా. శ్రీనివాసరావు, బోర్వంచ గ్రామ సర్పంచ్ కే. ఉదయరాజు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థాన అభివృద్ధికి ముందు ఉంటాను

● తాను శ్రీ కాటమరాజు గంగాభవాని స్వామికి భక్తుడనే. ● కాటమరాజు దేవస్థానం కు సేవ చేసే అవకాశం రావడం అదృష్టం గా భావిస్తా.● టిడిపి ఇన్చార్జ్ మరియు లెడ్ క్యాప్ చైర్మన్ ఎరిక్షన్ బాబు



**మార్కాపురం, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం ఆవరణలో ప్రభుత్వ నిధులతో ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరుకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ లెడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఎరిక్షన్ బాబు టెంకాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. అటుపిమ్మట జరిగినటువంటి చిన్నపాటి సమావేశంలో శ్రీ కాటమరాజు ఆలయ అభివృద్ధికి గతంలో 30 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లైటింగ్ ను కూడా ఇచ్చామని కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్, దేవస్థానం కమిటీ సభ్యుల కోరిక మేరకు ఇంకా వివిధ పనులు చేపట్టేందుకు తాను ముందు ఉంటానని ఇన్చార్జి తెలియజేశారు. తాను కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండల అధ్యక్షుడిగా ఉన్న సమయంలో గొల్లపల్లి గ్రామం వద్ద ఉన్నటువంటి కాటమరాజు ఆలయానికి సరైన రోడ్డును ఏర్పాటు చేసినటువంటి చరిత్ర ఉందని, ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి వచ్చిన తరువాత మొదటగా కాటంరాజు గంగమ్మ తల్లి దర్శనం చేసుకున్నానని తెలియజేశారు. తామందరం కాటంరాజు స్వామికి భక్తులుగా కొనసాగుతున్నామని, ఇక్కడ ఈ ఆలయానికి సేవ చేసే మహాద్భాగ్యం రావడం తన పూర్వజన్మ సుకృతం అని ఆయన తెలియజేశారు.. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు ప్రధానమైనటువంటి ఆలయాలు అయిన త్రిపురాంతకం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయం, శ్రీ కాటంరాజు గంగాభవాని ఆలయం మరియు శ్రీశైలానికి సమీపంలో ఉన్నటువంటి ప్రఖ్యాత దేవాలయం అయినటువంటి ఇష్టకామేశ్వరి అమ్మవారి గుడి ల యొక్క అభివృద్ధికి తాను ఎన్నో విధాలుగా ప్రయత్నం చేస్తున్నారని ఈ మూడు ఆలయాలకు ఉన్న విశిష్టత తనకు తెలుసని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి కాటమరాజు ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియపరిచారు. ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయం మరియు కాటమరాజు దేవస్థానం నల్లమల్ల అడవి ప్రాంతంలో ఉండి ఎంతో మహిమలను కలిగి ఉన్నాయని భక్తులు నమ్ముతారని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి తనకు గురువుగారిని వారిని అడిగి ఈ ఆలయానికి వీలున్నంతవరకు నిధులు సాధిస్తానని తెలిపారు. తన పరిధిలో ఉన్నంతవరకు కమిటీ వారికి సహకరిస్తానని ఆలయ పూజారులకు కూడా గౌరవ వేతనం ఇప్పించేందుకు నియమ నిబంధన ప్రకారం ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వారి స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ఆలయ పరిసరాల్లో బయో మరుగుదొడ్లను ఒక్కొక్కటి మూడు లక్షల రూపాయలు విలువైనటువంటి వాటిని 10 ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు ప్రారంభించానని తెలియజేశారు... గతంలో 2014 19 మధ్య కాలంలో అచ్చం నాయుడు రాష్ట్ర బీసీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పెద్దారవీడు మండలానికి శాంక్షన్ అయినటువంటి బీసీ కమ్యూనిటీ హాల్ను అప్పటి శాసనసభ్యులు స్వర్గీయ పాలపర్తి డేవిడ్ రాజు మండల నాయకుల అందరి అభిప్రాయాలతో కాటంరాజు ఆలయం వద్ద నిర్మించేందుకు శంకుస్థాపన కూడా నిర్వహించారని కొన్ని కారణాల వల్ల అది ప్రారంభించలేకపోయారని తెలియజేశారు. త్వరలో తాను బీసీ సంక్షేమ శాఖ మంత్రి కలిసి పెద్దారవీడు మండల నాయకులతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశించిన విధంగా బీసీలకు అండగా నిలవడానికి తమ వంతు కృషి చేస్తున్నామని, వీలున్నంతవరకు గతంలో శంకుస్థాపన చేసిన బీసీ కమ్యూనిటీ హాల్ను ఆగిపోయిన నిధులు సాధించుకుని వచ్చి నిర్మించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎక్కడైనా ఆలయాల వద్ద భక్తి భావం ఉండాలే తప్ప రాజకీయ భావాలు ఉండకూడదని తాను విశ్వసిస్తానని, ఇటువంటి ఆలయాల వద్ద అన్ని పార్టీల వారు ప్రాతినిధ్యం వహిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తుండటాన్ని అందరూ అభినందిస్తున్నారని పార్టీ భేదాలు లేకుండా గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయం ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ మరియు కమిటీ సభ్యులందరూ ఎంతో గొప్పగా ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాను చేయబోతున్నటువంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రకటించినటువంటి ఎరిక్సన్ బాబుకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. వారితో పాటుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలువురు రాజకీయ పార్టీల నాయకులు, గిద్దలూరు మార్కాపురం నియోజకవర్గాల నుండి కూడా వివిధ వర్గాల వారు హాజరై ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ మరియు కమిటీ ప్రధాన కార్యదర్శిలు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ రియల్ ఎస్టేట్ ,వంటేరు నాగేశ్వరరావు యాదవ్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్ ఆర్మీ, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్ గుండం చర్ల, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్,యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు అడకా రాజగోపాల్ యాదవ్ ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాముల పోలరాజు పెద్దిరాజు యాదవ్, మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి సీనియర్ నాయకులు మొత్తం శ్రీనివాస్ రెడ్డి చంద్రగుంట నాగేశ్వరరావు గుణం చర్ల గ్రామ సర్పంచ్ ఎద్ల రామకృష్ణారెడ్డి త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు వలరాజు యాదవ్, రోడ్ల అభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ నక్కా శ్రీను యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు మూడో మంచు కొండ గురవయ్య యాదవ్, పాముల పోల్ రాజు యాదవ్ ఆర్మీ, గొబ్బూరు గొర్ల రామయ్య యాదవ్, మాజీ సర్పంచ్ యానా వెంకటేశ్వర్లు యాదవ్, ఆలయ పూజారులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ , వైసిపి నాయకులు కూడా పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దైవచింతనతో జీవించాలి ఎంపీపీ రామిశెట్టి.

## చిగురుకోట సి ఎస్ ఐ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ



**ముదినేపల్లి డిసెంబర్ 18 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామంలో నూతనంగా నిర్మితమైన సి ఎస్ ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి, ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి, క్రీస్తు బోధనలకు అనుగుణంగా జీవించాలని సూచించారు. సువార్తికులతో కలిసి ఎంపీపీ సత్యనారాయణ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, వైఎస్ఆర్‌సీపీ ఏలూరు జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు వర్రె పాండురంగారావు (రంగా), గ్రామ నాయకులు, సంఘ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వరరావు కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు డిసెంబర్ 18(వార్త ప్రభ)** గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మన దేశ మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, కళాశాల యాజమాన్యం సభ్యులు, విద్యార్థులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.


# షేక్ జ్యోతి పార్థివ దేహానికి నివాళులర్పించి,ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీపీ



**ముదినేపల్లి డిసెంబర్ 18(వార్త ప్రభ)**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముదినేపల్లి మండల దివ్యాంగులు విభాగం అధ్యక్షులు షేక్ ఆకాష్ మాతృమూర్తి షేక్ జ్యోతి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ మృతురాలి స్వగృహానికి చేరుకుని జ్యోతి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు, నియోజకవర్గ దివ్యాంగులు విభాగం అధ్యక్షులు గోశాల రాజేష్, మండల దివ్యాంగులు విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులి నరసింహ, గంధపూడి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంపై ఏసీబీ దాడి

## *లంచం తీసుకుంటూ దొరికిన డిడి, సీనియర్ అసిస్టెంట్, రిటైర్డ్ ఉద్యోగి*



**కాకినాడ, డిసెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడలోని జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం మెరుపుదాడి నిర్వహించారు. కారుణ్య నియామకం, పెన్షన్ సెటిల్‌మెంట్ పనుల నిమిత్తం 40 వేల లంచం తీసుకుంటూ డిప్యూటీ డైరెక్టర్ ఎం లల్లి, సీనియర్ అసిస్టెంట్ కారెపు సూర్య శివప్రసాద్‌లు ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. కాట్రేనికోన మండలం అడవిపేటకు చెందిన గెద్దాడ చక్రవర్తి నుంచి ఈ మొత్తం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. లంచం వ్యవహారంలో మాజీ ఉద్యోగి యాదల సత్యనారాయణను మధ్యవర్తిగా ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది. బాధితుడు చక్రవర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ కిషోర్ నేతృత్వంలో అధికారులు ఉచ్చు బిగించారు. లంచం తీసుకుంటున్న సమయంలో నిందితులను పట్టుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, వారిని రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

# మాతృదేశానికి సేవ చేయడం అభినందనీయం..

● నాట్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.. శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు..







**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** విదేశాలలో ఉంటూ మాతృదేశానికి సేవలు చేయడం అభినందనీయం అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. గురువారం ఉదయం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో గుడివాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. కన్న తల్లి, జన్మ భూమిని మర్చిపోకుండా.. నాట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. మనం ఏ స్థాయికి చేరుకున్న మూలాలను మర్చిపోకూడదన్నారు. విదేశాలకు వెళ్ళి సంపాదించుకోవడం కంటే.. మాతృమూర్తి, మాతృ దేశానికి సేవ చెయ్యడంలో వచ్చే ఆనందం వేరన్నారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించాలనీ, సేవా దృక్పథంతో కూడిన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేడు నాట్స్ ఆధ్వర్యంలో చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. సమాజానికి ఇవ్వడంలో నాట్స్ ఎప్పుడు ముందే ఉంటుందనీ, వారు చేసే కార్యక్రమాల్లో నేను ఎప్పుడూ మద్దతుగానే ఉంటానన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము, నాట్స్ ప్రతినిధులు, గుడివాడ ఐఎంఏ పెద్దలు వెంకయ్య నాయుడుకు గౌరవ సత్కారం చేశారు. తొలుత శిబిరాన్ని ప్రారంభించిన వెంకయ్య నాయుడు, అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. 30 విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటరావు, నాట్స్ చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు శ్రీహరి మందాడి, గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, ఐఎంఏ పెద్దలు డాక్టర్ మన్నెం భవాని శంకర్, డాక్టర్ పాలడుగు వెంకటరావు, నాట్స్ మరియు ఐఎంఏ ప్రతినిధులు జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, మజ్జాడ నాగరాజు, మందాడి కిరణ్, నిమ్మగడ్డ సత్యసాయి, సజ్జా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పదిమందికి ఉపయోగపడేలా.. ఆదర్శవంతంగా బతకాలి

● ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో వెంకయ్య నాయుడు.. సభ వేదికపై ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కళాశాల కమిటీ పెద్దలు





**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మనం బ్రతికే బ్రతుకు పదిమందికి ఉపయోగ పడేలా.. ఆదర్శప్రాయంగా ఉండాలని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. మహనీయులు పుట్టిన నేల గుడివాడ అని పేర్కొన్న ఆయన ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన ఏఎన్ఆర్ కళాశాల విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు గురువారం విజయవంతంగా ముగిశాయి కళాశాల ముగింపు వజ్రోత్సవ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, డాక్టర్ కామినేని శ్రీనివాస్, వర్ల కుమార్ రాజా.. హైకోర్టు జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావు, ఎన్టీఆర్ కుమారుడు అక్కినేని వెంకట్ తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వజ్రోత్సవ వేడుకల పైలాన్ ఆవిష్కరించిన వెంకయ్య నాయుడు.. స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన ఇంజనీరింగ్ అకడమిక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సభలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు కృషి ఫలితంగా ఏర్పాటైన ఏఎన్ఆర్ కళాశాల ఎందరికో బంగారు భవిష్యత్తును అందించడం గొప్ప విషయం అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనించాలనీ, రానున్న ఏ.ఐ సాంకేతికతతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు రానున్నాయన్నారు. విద్యా ఉపాధితో పాటు విజ్ఞానం కూడా నేర్పాలనీ, ఉపాధ్యాయులు.. పిల్లలకు సంస్కారంతో కూడిన చదువును నేర్పాలని వెంకయ్య నాయుడు సూచించారు. ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుం టూనే మన పద్ధతులు, సంప్రదాయాలు వైపు పయనించాలన్నారు. గొప్ప నటుడిగానే కాక విద్యా దాతగా మరణించిన తర్వాత కూడా నేటికి చిరస్థాయిగా అక్కినేని నాగేశ్వరరావు నిలిచి ఉన్నారనీ కొనియాడారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పెద్దలు ఇచ్చిన స్ఫూర్తితో కళాశాలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే మరిన్ని కోర్సులు అందుబాటులోకి వచ్చేలా తన శక్తివంతం లేకుండా కృషి చేస్తానన్నారు. వేడుకలు కేవలం పూర్వ విద్యార్థుల సమ్మేళనంగా మాత్రమే నిర్వహించకుండా.. విద్యార్థులకు ప్రయోజనకరంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం వెంకయ్య నాయుడుని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. కళాశాల కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, మాజీ విజిలెన్స్ కమిషన్ చీఫ్ కమిషనర్ కె.వి చౌదరి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అక్కినేని కుటుంబ సభ్యురాలు జోష్న, సుదర్శన్ బయోటెక్ ఎండి రామ్ రెడ్డి, జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ సీఆర్కే ప్రసాద్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ప్రొఫెసర్ రాంజీ పూనా, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పిన్నమనేని బాబ్జి, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్ కే. ప్రసాద్, సెక్రటరీ కె.ఎస్. అప్పారావు, కోశాధికారి పి.కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామారావు, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరావు, డాక్టర్ సూరపనేని శ్రీనివాసరావు తదితరులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అవగాహన లేమితో చేసే చిన్న పొరపాటు.. పసిపిల్లల జీవితానికి శాపం కావొద్దు

● పోలియో డే ప్రచార పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా..



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ఈనెల 21వ తేదీన జరిగే పోలియో డేను అందరం కలిసి విజయవంతం చేద్దామని గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అవగాహన లేమితో చేసే చిన్న పొరపాటు పసి పిల్లల జీవితానికి శాపం కాకూడదని ఎమ్మెల్యేలు అన్నారు. టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో పోలియో డే ప్రచార పోస్టర్లను ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా ఆవిష్కరించారు. పోలియో డే విజయ వంతానికి చేస్తున్న ఏర్పాట్లను వైద్య అధికారులు ఎమ్మెల్యేలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాలు మీడియాతో మాట్లాడారు.. గుడివాడ, పామర్రు నియోజకవర్గాల ప్రజలందరూ పోలియో డే సందర్భంగా ఈనెల 21వ తేదీన తమ సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియోపై నిరంతర విజయం పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పోలియో డే కార్యక్రమాలను మనందరం కలిసి విజయవంతం చేద్దామని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. అధికారులతో పాటుగా, కూటమి శ్రేణులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మెడికల్ ఆఫీసర్ సురేష్, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చాట్ల రమేష్, మున్సిపల్ ఎంఈ ప్రసాద్, డాక్టర్ శ్వేత, ఎంవి ప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వై.నాగేశ్వరరావు, కార్యదర్శి కిరణ్ బాబు, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

● భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి మాసోత్సవాలు..




**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** వివేకానంద స్వామి మాసోత్సవాల్లో భాగంగా భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో విద్యాలయ స్కూల్ నందు స్వామి వివేకానంద స్ఫూర్తి వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. నేటి ముఖ్య వక్తగా పాల్గొన్న యోగమిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే స్వామి వివేకానంద బోధనల్ని అలవరుచుకుని లైఫ్ స్కిల్స్ తో, సబ్జెక్ట్ నా లెడ్జి ని సంపాదించి సంస్కార వంతమైన అలవాట్లను, పాటించాలన్నారు. మరియు పేరెంట్స్ ని గౌరవించడం, టీచర్స్ గౌరవించడం, స్వామి వివేకానంద బోధనలు, చికాగో ప్రసంగాలు వినడం చెయ్యాలన్నారు. గుడివాడ శాఖ అధ్యక్షులు తిరుమలశెట్టి హరిక మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. మరియు పూర్ణ వందేమాతరం, వివేకానంద బోధనలపై క్విజ్, ఎలక్యుషన్, ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ -2025 కండక్ట్ చేసి, స్వామి వివేకానంద 163వ జయంతి (జనవరి 12, 2026) రోజున విద్యార్థులకు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేస్తామన్నారు. విద్యాలయ కరస్పాండెంట్ బొప్పన విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదర్శవంతమైన అలవాట్లను స్వామి వివేకానంద బోధనల ద్వారా ప్రాకిటికల్ గా అవలంబిచేటట్లు స్కూల్ లో టీచర్ ఆధ్వర్యములో ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములకు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ స్వామి వివేకానంద కార్యక్రమాల విభాగం కన్వీనర్ కూరాళ్ల శ్యామ్ సుందర్, కన్వీనర్ గా మరియు యోగా కార్యక్రమాల కన్వీనర్ చందన లీలా శ్రీనివాస్, ప్రాజెక్టు చైర్మన్‌గా ప్రాజెక్ట్ కో చైర్మన్‌గా పినపాల చంద్రశేఖర్ లు వ్యవహరించారు. అలాగే స్వామి రామ్మోహన్ రావు, తిరుపాల్ గుప్తా, గంట చైతన్య మరియు మూడెడ్ల శ్రీధర్ తదితర సంస్థ సభ్యులు, పూర్వ అధ్యక్షులు, వివిధ విభాగాల కన్వీనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ....




**కృత్తివెన్ను,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** డిజిటల్ న్యాయం ద్వారా సమర్థవంతమైన అలాగే వేగవంతమైన పరిష్కారము అనే అంశంపై గురువారం 25 న మండల స్థాయిలో జరిగిన వివిధ పోటీ పరీక్షలలో సెయింట్ జాన్స్ విద్యార్థులు విజయం సాధించారు వ్యాసరచనలో మొదటి స్థానం పులి భరత్ (9వ తరగతి )రెండవ స్థానం ఎం దీక్ష మరియు కె నిస్సి కీర్తన (9వ తరగతి ) గెలుపొందారు డిబేట్ విభాగంలో బి జ్ఞానామృత ద్వితీయ స్థానంలో (8వ తరగతి) గెలుపొందినారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో పాల్గొంటారు. స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పోటీలలో విజేతలైన విద్యార్థులను స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జాన్సీ మేడం మరియు కరస్పాండెంట్ సాబు జాన్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒరిస్సా యువకుడు మృతి



**విస్సన్నపేట,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిధిలో నూజివీడు నుండి విస్సన్నపేట వస్తున్న ఒరిస్సా కు చెందిన యువకుడు మహాదేవ గురుదేవ్( 26 ) హెల్మెట్ కలిగి బైక్ నడుపుతూ లారీ క్రాస్ చేయబోయి ముందుకు వెళ్లి వెనుకకు రావడం మృతికి కారణమైనట్లు ఎస్సై జి.రామకృష్ణ తెలియజేశారు. వెనక నుండి వస్తున్న ఆటోకు ముందు పెడుతున్న లారీకి మధ్యలో గ్యాప్ తీసుకునే సమయం లేకపోవడంతో హఠాత్పరిణామం జరిగినట్లు ఆయన చెప్పారు. లారీ యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ మీడియా సమావేశంలో తెలియజేశారు.

# ఎన్ ఎస్ పి స్థలానికి రీ సర్వే



**నందిగామ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయాలకు కేటాయించిన ఐదు ఎకరాల స్థలంను రీ సర్వే జరిపించి చుట్టూ కంచెను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు జవహర్లాల్ నెహ్రూ ఎడమ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ కోట వీరబాబు, డి సీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ లు తెలిపారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి కార్యాలయాలకు చెందిన ఐదు ఎకరాలు భూమిని కూటమి నాయకుల అభ్యర్థనతో మండల రెవెన్యూ అధికారి నూతక్కి సురేష్ ఈ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా కోట వీరబాబు, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఎన్ఎస్పి కి చెందిన ఐదు ఎకరాల స్థలం ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి డి ఈ, ఏ ఈ,డబ్ల్యూ యు ఏ ప్రెసిడెంట్లు, మన్నే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా కృషి

● కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం





**రామచంద్రపురం,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** పంట సాగులో రైతులకు యూరియా కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల వ్యాపారులు, సహకార సంఘాలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురంలోని ప్రసన్న విగ్నేశ్వర ఫంక్షన్ హాలులో రామచంద్రపురం సబ్-డివిజన్ పరిధిలోని ఎరువులు వ్యాపారులు, సహకార సంఘాల సమన్వయ సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు వాసంశెట్టి సత్యం పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు దాళ్వా పంటకు అవసరమైన యూరియా రైతులకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎవరూ యూరియా కోసం అధైర్య పడవద్దని విడతల వారీగా పంటకు అవసరం మేర సరఫరా జరుగుతుందన్నారు. అలాగే ముందుగానే పంట విస్తీర్ణం మొత్తానికి కావాల్సిన యూరియా ఒకేసారి తీసుకుని నిల్వ ఉంచుకోవద్దని, దాని వల్ల అవసరమైన రైతులకు తగిన సమయంలో ఎరువులు అందని పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అలాగే ప్రైవేటు రిటైల్ ఎరువుల డీలర్లు సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రామచంద్రపురం ఏవో మణిదీప్ మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి ప్రతి రైతుకు యూరియా సరైన సమయానికి చేరేలా పనిచేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అమ్రుత్, కె గంగవరం ఏవో సద్గురు మూర్తి, రామచంద్రపురం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకా సురేష్, ప్రసన్న విఘ్నేశ్వర సత్తి వెంకటరెడ్డి, కె గంగవరం డీలర్, సెక్రటరీ పెదబాబు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, సొసైటీ సిఈవో లు తదితరులు పాల్గొన్నారు.

# "గిజిగాని గూడు" పుస్తకావిష్కరణ





**హైదరాబాద్, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జడ్పీ హైస్కూల్లో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న విరచిత "గిజిగాని గూడు" పుస్తకావిష్కరణ రవీంద్ర భారతి, హైదరాబాద్ లో ఘనంగా జరిగింది.కాలిఫోర్నియా వీక్షణం 160వ సాహితీ సమావేశం సందర్భంగా అమెరికా నివాసులు డా. గీతామాధురి, ప్రముఖ తెలుగు నటులు సుబ్బరాయ శర్మ,సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్,ప్రముఖ కవి దాస్యం సేనాధిపతి, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ చేతుల మీద పుస్తకావిష్కరణ జరుగడం గమనార్హం..అనంతరం బహు గ్రంథకర్త (87)గద్వాల సోమన్నను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు,సాదనాల వెంకటస్వామి,డా. రాధా కుసుమ మున్నగు వారు.పాల్గొన్నారు.పుస్తక రచయిత గద్వాల సోమన్నను శ్రేయోభిలాషులు, మిత్రులు మరియు ఉపాధ్యాయులందరూ అభినందించారు.

# అక్రమణాలు తొలగింప చేసిన ఏ పీ ఆర్ డి సి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం పెరికీడు వద్ద పెదపాడు రహదారి అభివృద్ధి లో తలెత్తిన రోడ్డు ఆక్రమణ సమస్యను గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ చొరవ తీసుకొని పరిష్కరించారు. ఎన్ హెచ్ 216 హెచ్ జాతీయ రహదారి పెరికీడు నుంచి వయా పెదపాడు మీదుగా ఏలూరు వరకు 18 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారికి మూడేళ్ల కిందట ఎన్ డి బి నిధులు రూ. 58కోట్లు మంజూరు అయ్యాయి.రహదారి అంతా అభివృద్ధి చేయగా పెరికీడు వద్ద ఆక్రమణ కారణంగా కొద్ది మేర పనులు పెండింగ్ పడ్డాయి.గరికిపాటి జోక్యం చేసుకొని ఆక్రమణలు తొలగింప చేశారు. దీంతో ఆర్ అండ్ బి అధికారులు పెండింగ్ పనులు గురువారం నిర్వహించారు. ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక ప్రజలు, ఏ పీ ఆర్ డి సి డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు వేగిరెడ్డి పాపారావు, సింగవరపు దుర్గారావు , సుంకర సాంబశివ రాయల్, తెర్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్వర్యంలో చర్మవ్యాధుల మెడికల్ క్యాంపు..



**గుడివాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో ఆదిత్య కాలేజీలో రొటేరియన్ డాక్టర్. సిహెచ్ సుగుణవతి తో బాలికలకు చర్మవ్యాధుల అవగాహనా సదస్సు మరియు మెడికల్ క్యాంపు జరిగింది. ఇందులో సుమారు 60 మంది బాలికలు పరీక్షలు చేశారు. అలాగే అవసరమున్న వారికి ఫ్రీగా మందులు ఇవ్వడం జరిగింది. ఆదిత్య కాలేజీ ప్రిన్సిపల్ ఎం.రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపల్ అలియ బేగం, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్ మరియు కాలేజీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాలుగొన్నారు. అలాగే రోటరీ మెంబర్స్ ప్రెసిడెంట్ వై. నాగేశ్వరావు, సెక్రటరీ జి. కిరణ్ బాబు, పాస్ట్ ప్రెసిడెంట్ బలుసు శంకర రావు, కట్టా శ్రీనివాసరావు, కొల్లి శ్రీనివాసరావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు మొదలగు వారు పాలుగొన్నారు.

# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు...



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో గురువారం పరాంకుశం రామాచార్యుల్లు ఆధ్వర్యంలో మహిళా భక్తులు వైభవంగా ధనుర్భాస ఉత్సవాలు నిర్వహించారు.



# దేశంలో క్యాన్సర్ ఆసుపత్రుల విస్తరణ కు కేంద్రం చర్యలు

● విశాఖ 'హెూమి భాభా' క్యాన్సర్ ఆసుపత్రి విస్తరణకు ప్రతిపాదనలు

● ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం



**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** దేశంలో నానాటికి పెరుగుతున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడంతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దేశంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో దశలవారీగా క్యాన్సర్ ఆసుపత్రులను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర పబ్లిక్ గ్రీవెన్స్, ప్రధాని కార్యాలయ శాఖ మంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు. దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. టాటా మెమోరియల్ సెంటర్ భాగస్వామ్యంతో దేశంలో పలు ప్రాంతాల్లో క్యాన్సర్ ఆసుపత్రుల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖ లో హెూమి భాభా కేన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ ఇప్పటికే పూర్తిస్థాయి సమగ్ర క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తుందని తెలిపారు. 2022 లో రూ.556.58 కోట్ల వ్యయంతో అణుశక్తి శాఖ ఆధ్వర్యంలో టాటా మెమోరియల్ సెంటర్ నెలకొల్పిన ఈ ఆసుపత్రిలో అదునాతన క్యాన్సర్ వైద్య సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో ఆసుపత్రిని మరింత విస్తరించే ప్రతిపాదన ఉందన్నారు. ఏపీలో రంగరాయ వైద్య కళాశాలతో పాటు మరో 18 ప్రభుత్వ, ప్రైవేటు కేన్సర్ ఆసుపత్రులు నేషనల్ కేన్సర్ గ్రిడ్ కింద రిజిస్టర్ అయ్యాయని కేంద్ర మంత్రి వివరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఫెన్సింగ్ పోటీలలో శారద విద్యాసంస్థల విద్యార్థికి కాంస్య పతకం

## –జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన కే. జీవన్ సందేశ్



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** గుంటూరులో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో జరిగిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీలలో శారదా విద్యాసంస్థల విద్యార్థి కే .జీవన్ సందేశ్ కు కాంశ్య పతకం లభించింది. దీంతో జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు కే. జీవన్ సందేశ్ ఎంపిక అయ్యాడు. విజయవాడలోని మొగల్రాజపురం లో ఉన్న శారద విద్యాసంస్థల్లో సీనియర్ ఇంటర్ బైపిసి చదువుతున్న కే జీవన్ సందేశ్ కాంస్య పతకాన్ని సాధించటంతో కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శారద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై. రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదా దేవి కాంస్య పథకాన్ని సాధించిన కే. జీవన్ సందేశ్ ను అభినందించారు. తమ విద్యార్థి జీవన్ సందేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు .తన ప్రతిభతో జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక అవ్వటం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలు మానసిక, శారీరక బలాన్ని ,ధైర్యాన్ని పెంచుతాయని వారు అభిప్రాయపడ్డారు. చదువుతోపాటు ఆటల్లో కూడా విద్యార్థులు ఆసక్తి చూపించాలని, రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి క్రీడాకారులుగా నిలవాలని వారు కోరారు .కళాశాల అడ్వైజర్ ఈఎస్ఆర్కే ప్రసాద్, కళాశాల జిఎం జి.వి.రావులు మాట్లాడుతూ కాశ్య పతకం సాధించిన జీవన సందేశ్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ విజేతగా నిలుస్తూ భవిష్యత్తులో ఎన్నో బంగారు పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల యాజమాన్యం గర్వించే విధంగా చదువుతోపాటు క్రీడారంగంలో ఎంతో పేరు ప్రఖ్యాతలతో నిలవాలని వారు అభినందించారు. అంతేకాక ఆటలతో మానసిక,చారీరక ఆహ్లాదకరమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు,అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్రను కలసిన జీపీ రామకృష్ణ




**పెడన,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన కైలా రామకృష్ణ గురువారం నాడు మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి లోని సచివాలయంలో కలసి తనకు జిపి హెూదా కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పదవికి పూర్తి న్యాయం చేయాలని మంత్రి రవీంద్ర కైలా కు సూచించారు. మంత్రిని కలసినవారిలో గొరిపర్తి రాజ్ కిషోర్ యాదవ్ కైలా వెంకట నాగ ప్రతీష్ యాదవ్ కూడా వున్నారు.

# మల్లవల్లి లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

● ఆమరణ దీక్ష చేపట్టిన జనసేన నాయకులు

చలమలశెట్టి రమేష్ బాబు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ సమీపంలోని బాపులపాడు మండలం మల్లవల్లి ఏ. పి. ఐ. ఐ.సి, లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని,అలాగే బాపులపాడు మండల కేంద్రమైన బాపులపాడు గ్రామ పంచాయతీలో దారుణంగా పెంచిన ఇంటి పన్నుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ హనుమాన్ జంక్షన్ లో గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు షేక్ అహమ్మద్ గురువారం ఉదయం పెద్దఎత్తున ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఈ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నందుకు పవన్ కళ్యాణ్ ని నన్ను క్షమించండి అని కోరాడు. మల్లవల్లి లో సన్న చిన్నకారు రైతులను గత ప్రభుత్వం మోసగించిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పవన్ కళ్యాణ్ మల్లవల్లి స్వయంగా వెళ్లి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. అలాగే యువగళం పాదయాత్ర చేసిన లోకేష్ కూడా ఆ గ్రామం మీదుగా వెళ్లి రైతులకు హామీ ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ లో కూడా దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సుముఖంగా మాట్లాడారని అయినా ఇంత వరకు అతిఅతి లేదని అన్నారు. అలాగే బాపులపాడు గ్రామ పంచాయతీలో దారుణంగా పెంచిన పన్నులను తగ్గిస్తామని ఉన్నతాధికారులు 9 నెలల క్రితం హామీ ఇచ్చినప్పటికీ తాత్సారం చేయడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని అన్నారు. ఈ రోజు దీక్షా శిబిరం లో చలమలశెట్టి రమేష్ బాబు కి మద్దతుగా రిలే నిరాహారదీక్ష లో జనసేన వీర మహిళలు పరుచూరి సుజిని,బండారు లక్ష్మి ప్రసన్న, మద్దా జయరాణి, రెడ్డి లత ఆమరణ దీక్ష చేస్తున్న వారికి మద్దతుగా పాల్గొన్నారు. ఈ రోజు దీక్షా ప్రాంగణం వద్దకు వచ్చి మద్దతు తెలిపిన వారిలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, బి.జె.పి, తెలుగు దేశం పార్టీతో పాటు మల్లవల్లి బాధిత రైతులు అభిమానులు , బాపులపాడు గ్రామ పంచాయతీ బాధితులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు.

# గోపికా గీతం

## (తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

**పాశురాం - 3**



"ఓంగి ఉలగళంద ఉత్తమన్ పేర్పాడి
నాంగళ్ నమ్ పావైక్కు చాత్రి నీరాడినాల్
తీంగిన్రి నాడెల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్దు
ఓంగు పెరుం శెన్నెల్ ఊడు కయల్ ఉగళ
పూంగువళై ప్పోదిల్ పొరి వండు కణ్ పడుప్ప
తేంగాదే పుక్కిరుందు శీర్త ములై పత్రి వాంగ
క్కుడమ్ నిరైక్కుమ్ వళ్ళల్ పెరుం పశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిరైందేలో రెమ్పావాయ్."

వివరణ: త్రివిక్రమ వైభవం – లోక కళ్యాణం

ఈ పాశురంలో ఆండాళ్ తల్లి లోక క్షేమం కోసం భగవంతుని ప్రార్థిస్తూ, ఆ త్రివిక్రమ అవతార విశిష్టతను కొనియాడారు. సత్యసంధుడు, మహాదాత అయిన బలి చక్రవర్తి వద్దకు వామనుడిగా వెళ్ళిన శ్రీమహావిష్ణువు, మూడడుగుల నేలను దానంగా కోరి, త్రివిక్రమ రూపంతో ఆకాశాన్ని, భూమిని కొలిచిన అద్భుత ఘట్టాన్ని ఇక్కడ స్మరించుకున్నారు.

ఆ పురుషోత్తముని దివ్య నామాలను కీర్తిస్తూ మనం ఈ వ్రతాన్ని ఆచరిస్తే, లోకమంతటా కరువు కాటకాలు తొలగి, సర్వశుభాలు కలుగుతాయని ఆమె పేర్కొన్నారు.

ఈ వ్రతం వల్ల కలిగే శుభ ఫలితాలు:

సమృద్ధిగా వర్షాలు: నెలకు మూడు సార్లు తగిన రీతిలో వర్షాలు కురిసి, ధరణి పులకించి, దేశమంతా సుభిక్షంగా మారుతుంది.

కనువిందు చేసే ప్రకృతి: వరి పంటలు ఆకాశాన్నంటేలా నిట్టనిలువునా పెరుగుతాయి. పంట పొలాల్లోని నీటిలో చేపలు ఆనందంగా ఎగురుతూ కనిపిస్తాయి. కలువల మధ్య తుమ్మెదలు మైమరిచి నిద్రించేంతటి ప్రకృతి సౌందర్యం నెలకొంటుంది.

అక్షయమైన గోసంపద: ఉదార స్వభావం కలిగిన గోవులు అమితమైన పాలను ప్రసాదిస్తాయి. పాత్రలు నిండి పొర్లిపోయేలా పాలను ఇచ్చే ఆవుల వల్ల యాదవ లోకం సు-సంపన్నం అవుతుంది.

అచంచలమైన ఐశ్వర్యం: లోకమంతా శాంతి, సౌభాగ్యాలతో విరాజిల్లుతుంది. భగవంతుని అనుగ్రహం వల్ల తరిగిపోని సంపద (నీంగాద శెల్వమ్) ప్రజలందరికీ లభిస్తుంది.

దివ్య పిలుపు

"ఓ గొల్లభామలారా! రండి, ఆ గోపాలుని దివ్య నామాలను స్మరిస్తూ ఈ వ్రతాన్ని ఆచరిద్దాం. మనస్సును ఆ పరమాత్మ పాదపద్మాలపై నిలిపి, ఆయన మహిమలను పాడుకుందాం. మనం చేసే ఈ చిన్ని ప్రయత్నం విశ్వశాంతికి, లోక సమృద్ధికి మార్గం చూపుతుంది."

సారాంశం: ఈ పాశురం కేవలం ఒక ప్రార్థన మాత్రమే కాదు, ప్రకృతికి మరియు పరమాత్మకు మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఒక గొప్ప సందేశం. భక్తితో చేసే వ్రతం వ్యక్తిగత ముక్తినే కాక, సమస్త లోకానికి సౌభాగ్యాన్ని చేకూరుస్తుందని ఆండాళ్ మనకు బోధించారు.

ఆండాళ్ తిరువడిగలే శరణం

**–రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎమ్ఏ)

# నూతన అధ్యక్షునిగా పార్థ్ జిందాల్



**విజయవాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** సిమెంట్ తయారీదారుల సంఘం (సిమెంట్ మాన్యుఫ్యాక్చరర్ అసోసియేషన్ సీఎంఏ ) నూతన అధ్యక్షునిగా భారతదేశంలోని ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ జేఎస్ డబ్ల్యూ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్‌ను ఎన్నుకున్నట్టు ఆ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. అదే విధంగా సీఎంఏ ఉపాధ్యక్షుడిగా జెకె సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవపత్ సింఘానియా ను ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన సీఎంఏ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. సీఎంఏ చరిత్రలో తొలిసారిగా, అసోసియేషన్ యువ తరానికి చెందిన ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ నేతృత్వంలో నడుస్తుందని, దీని డైనమిక్ ఔట్‌లుక్ మరియు ఫార్వర్డ్ లుకింగ్ ఆలోచనలు సీఎంఏ మరియు దాని సుస్థిరత ఎజెండాను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన భారతీయ సిమెంట్ పరిశ్రమ ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించడానికి కొత్త శక్తిని మరియు దృక్పథాన్ని తీసుకురావడానికి నూతన కార్యవర్గం నాయకత్వంలో తామంతా పనిచేస్తామని వెల్లడించారు. అధ్యక్షుడిగా తన పాత్రలో జిందాల్ సీఎంఏ యొక్క పాలసీ ఎజెండాను పాలసీ రూపకర్తలు, రెగ్యులేటర్లు మరియు ఇతర వాటాదారులతో నడిపించడానికి బాధ్యత వహిస్తారు, స్థిరమైన ఉత్పాదక పద్ధతులు, శక్తి పరివర్తన (డీకార్బనైజేషన్) మరియు లాజిస్టిక్స్ ఆప్టిమైజేషన్, సీఎంఏ ఇండస్ట్రీలో సామూహిక స్వరం మరియు ప్రాధాన్యతలను ప్రదర్శించడం. మెంబర్‌షిప్ బేస్‌ను విస్తరించడం కూడా కీలకమైన ప్రాధాన్యతగా ఉంటుంది. తన ఎన్నికపై, సిమెంట్ తయారీదారుల సంఘం (సీ ఎం ఏ) అధ్యక్షుడు పార్థ్ జిందాల్ మాట్లాడుతూ, అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నాకు సంతోషంగా ఉంది.సిమెంట్ పరిశ్రమ ప్రస్తుతం సుస్థిరత ఆవశ్యకాలతో వేగవంతమైన మౌలిక సదు-పాయాల వృద్ధిని సాగిస్తోంది. నా దృష్టి కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో విధాన నిర్ణేతలతో లోతైన సహకారాన్ని పెంపొందించుకోవడం, భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు దాని సహకారంలో స్థిరంగా ఉంటూనే భారతీయ సిమెంట్ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని కలిగి ఉండేలా చూసుకోవడంపైనే ఉంటుంది అని చెప్పారు.సిమెంట్ తయారీదారుల సంఘం (సీ ఎం ఏ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాఘవపత్ సింఘానియా మాట్లాడుతూ, "సిమెంట్ తయారీదారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ బాధ్యతలను స్వీకరించడం నాకు గౌరవంగా ఉంది. సుస్థిరత, ఆవిష్కరణ మరియు పోటీతత్వం సమష్టిగా పురోగమించాల్సిన కీలకమైన దశలో భారత సిమెంట్ పరిశ్రమ నిలుస్తోంది. సీ ఎం ఎ 2070 నాటికి నికర జీరోగా ఉండాలనే భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉందన్నారు. చర్య కోసం మా పాలసీ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి మరియు భారతదేశ వృద్ధి మరియు దేశ నిర్మాణానికి మా నిరంతర భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి సీ ఎం ఎ సభ్య సంస్థలతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నా అని అన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడం గాంధీజీ ని అవమానించడమే-బొర్రా కిరణ్

● ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పేరు మార్చడాన్ని ● వ్యతిరేకిస్తూ మైలవరంలో కాంగ్రెస్ నేతలు నిరసన





**మైలవరం,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం గాంధీజీ ని, యావత్ భారతదేశ ప్రజలను అవమానించడమేనని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ మైలవరం పట్టణంలో గురువారం బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు.డాక్టర్ మన్మోహన్‌సింగ్ ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాని కి రాం రాం – మహాత్మా గాంధీ కి రామ్ రామ్ అంటూ నినాదా లు చేస్తూ నూజివీడు రోడ్డు లో గాంధీ విగ్రహానికి స్థానిక పార్టీ నాయకులతో కలసి బొర్రా కిరణ్ పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో (MGNREGS) గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (VBRAMJI) గా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదన్నారు.2005 లో నాటి కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ భారత ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు ఆనాటి యు పీ ఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ ఆలోచనతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (NREGA) చేయటం జరిగిందని ఈ పథకంతో దేశంలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో గ్రామీణ ప్రజలకు సంవత్సరంలో 100 రోజులు పని దినాలు కల్పించి వారికి ఉపాధి కల్పించాలని ఆనాడు కేంద్రం ఆలోచన చేసి ఈ పథకం తీసుకు వస్తే నేడు మోడీ సర్కారు ఆ పథకాన్ని రద్దు చేసి "వి బి రామ్ – జి" (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) పేరు పెట్టి గాంధీజీ నీ అవమానించాలని చూసే కుట్ర అని అన్నారు.గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక ఆశాజ్యోతి అని గ్రామీణ భూమి అభివృద్ధి, చెరువులు, రోడ్లు, మరియు నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.పథకం పేరు మార్చడం వల్ల కలిగే అవమానాన్ని, గ్రామీణ ప్రజల మనోభావాన్ని గమనించి, పథకం అసలైన లక్ష్యాలపై దృష్టి పెట్టాలన్నారు.రాజకీయాల కోసం పేర్లు ను తొలగించడం దేశ ప్రజలకు అవమాన మే అన్నారు.పేర్లు మార్చడంలో చూపుతున్న ఉత్సాహం,గాంధీ ని తొలగించాలన్న ఆలోచన, పథకం అమలులో ఎందుకు కనిపించడంలేదని ప్రశ్నించారు. వేతనాల ఆలస్యం, పని దినాల తగ్గింపు,నిధుల కొరత వంటి సమస్యలు గ్రామీణ ప్రజలను నిత్యం వేధిస్తున్నాయి.వీటికి పరిష్కారం చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం,పేర్ల మార్పులతో ప్రజల దృష్టిని మళ్లించడం ప్రధాని మోడీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీ పై ఈర్ష్య తో గాంధీ పేరును దేశ ప్రజలు పూర్తిగా మర్చిపోవాలని మోడీ – అమిత్ షా లు ఈ కుట్ర పన్నారని, ఇప్పటికైన ఎంపీ లు ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పేరు మార్చ కుండా వ్యతిరేకించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు శీలం రామకృష్ణ,దోసపాటి గిరి కుమార్,పిట్టల నాగేశ్వరావు,అన్నవరపు దుర్గారావు, మసనం సుధాకర్, చెరుకు ఆనంద రావు, అడ్డగిరి ముసలయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి హై స్కూల్ విద్యార్థులుక కేరీర్ గైడెన్స్



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కెరియర్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయు లు దారపురెడ్డి భాస్కర్రావు అధ్యక్షతన గురువారం కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యార్థి పాఠశాల దశ నుంచి తాము భవిష్యత్తులో ఏమి అవ్వాలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని అందుకు తగ్గ సరైన ప్రణాళికను ఏర్పాటు చేసుకుంటే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు. సమాజంలో ప్రతి వృత్తికి ఒక గౌరవభావం ఉందని ఏ వృత్తి ఎక్కువ తక్కువ ఉండవని మీరు ఏ వృత్తిని ఎంపిక చేసుకోవాలో అందుకు తగిన ప్రణాళిక రచించుకుని డాక్టర్ అవ్వాలంటే బైపీసీ గ్రూప్, గ్రూప్ 1,గ్రూప్ 2 ఉద్యోగాల కోసం సోషల్ స్టడీస్ గ్రూప్, ఇంజనీర్ అవ్వాలంటే ఎంపీసీ గ్రూప్, చిన్న వయసులో ఉద్యోగం సాధించాలంటే పాలిటెక్నిక్, నైపుణ్య విభాగంలో సెటిల్ అవ్వాలంటే ఐటిఐ కోర్సులు, సమాజంలో అన్ని వృత్తులను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని, కావున ఉపాధ్యాయుల పాఠ్యాంశాలు బోధించేటప్పుడు విద్యార్థుల ఆసక్తిగా అనుసరించాలని, ఆధునిక పోకడ గల ఆంగ్ల భాష పట్ల అవగాహన పెంపొందించుకుని, కంప్యూటర్ పట్ల మంచి అవగాహనతో పొంది మంచి జీతం, జీవితం పొందాటానికి కష్టపడి చదవాలని సూచించారు క్రీడాకారుడుగా ఎదగాలంటే శారీరిక దారుఢ్యం కలిగి ఉండాలని, వివిధ వృత్తులైన వడ్రంగి,డ్రైవర్, న్యాయవాద, పోలీస్, బ్యాంక్, రైల్వే, ఉద్యోగాలు పొందాలంటే మంచి విషయ పరిజ్ఞానం ఇప్పటినుంచి ప్రారంభించుకోవాలని అప్పుడే తల్లిదండ్రులుకు,పాఠశాలకు, మంచి పేరు రావడంతో పాటు అనుకున్న లక్ష్యసాధన సాధించబడుతుందని అందుకు వివిధ వ్యక్తులు జీవితాలను ఉదాహరిస్తూ అవగాహన కల్పించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తులసి భాస్కర్ మాట్లాడుతూ ఏదైనా ఉన్నత లక్ష్యం సాధించాలంటే ఉదయం 5 గంటలకే నిద్ర లేవాలని, క్రమశిక్షణతో కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నాగేంద్రరావు మాట్లాడుతూ సమయపాలన నిజాయితీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకారంతోనే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తూ సమాజంలో మంచి జీవితాన్ని పొందుతారనితెలిపారు. హిందీ ఉపాధ్యాయులు జవాది పద్మ మాట్లాడుతూ మాతృభాష తెలుగుతోపాటు, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ ని కూడా నేర్చుకుంటూ సెల్ ఫోన్ కు దూరంగా ఉండి జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు



**కాకినాడ,డిసెంబర్ 18 (వార్తాప్రభ) :** స్థానిక సాలిపేట బాలికోన్నత పాఠశాలలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. హెచ్.లక్ష్మి ఆదేశాల మేరకు బాల్య వివాహ ముక్త భారత్ పై జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి హెచ్ వెంకట్రావు ఆధ్వర్యం లో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల సంరక్షణ అధికారి జె. విజయ మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ కాంపెయిన్ కింద 16 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరమన్నారు. బాల్య వివాహాల నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందన్నారు. బాలలను స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. కౌన్సిలర్ బి. దుర్గారాణి మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిం చిన, సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారన్నారు. తెలియజేసారు సోషల్ వర్కర్ చినబాబు మాట్లాడుతూ బాలల విద్య, భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన, జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ నెంబర్ 112, ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలి, విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.పుష్పాగిరి, ఉపాధ్యాయులు కె. విశాలాక్షి, మేరీవిజయలక్ష్మి, కే రాజేశ్వరి, కె. రాధిక, ఎం. రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhateluguddaily@gmail.com. Cell: 9347993188